


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 139 | ది. 2-8-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 139 | Date : 2-8-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |

అన్నదాతకు డబుల్ సంక్షేమం
రెట్టింపు సంతోషం

బాబు సూపర్ 6



సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా
'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకానికి నేడు శ్రీకారం
రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ

గౌ॥ భారత ప్రధాని
శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో...
గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం ప్రారంభం

వేదిక
దర్శి, ప్రకాశం జిల్లా

తేదీ & సమయం
02 ఆగస్టు, 2025, 1 PM

అర్హులైన ప్రతి రైతుకు
ప్రతి ఏటా
రూ.20,000
ఆర్థిక సహాయం

అన్నదాత సుఖీభవ

నేడు మొదటి విడతలో
రూ.7,000 జమ
2వ విడత మరో రూ.7,000,
3వ విడత రూ.6,000

గతంలో ఇచ్చిన రూ.13,500 కంటే రూ.6,500 ఎక్కువ



అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనం

## ఇది సంక్షేమ ప్రభుత్వం..

● బల్లిపర్రు లో శాసనసభ్యులు కాగిత



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు పోతున్నది అని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చెప్పారు. పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో ని సచివాలయంలో శుక్రవారం ఆయన సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను జమ చేయను న్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని కూడా అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పదకాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జడ్పీటీసీ అర్జా నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు సలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ నాయకులు నందమూరు నీటి సంఘం అధ్యక్షుడు పరసా నాగరాజు మడక పాల కేంద్రం అధ్యక్షుడు జోగి సుబ్బారావు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## పేదల కళ్లలో ఆనందమే లక్ష్యం

- పింఛన్ల పంపిణీలో రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పేద ప్రజల కళ్ళల్లో ఆనందం, వారి అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వ్యాఖ్యానించారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండలం పండూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఒక్క రూరల్ నియోజకవర్గంలోనే 34,479(రూ.14 కోట్ల 85 లక్షల 41 వేలు) మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం ఈ నెల నూతనంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో మొత్తం 534(రూ.21,లక్షల 36 వేలు) స్పౌజు పింఛన్లను అందించడం జరుగుతుందని తెలిపారు.ఠంచనుగా పింఛన్ అందిస్తూ పేదల జీవితాలకు భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, పాల్గొన్నారు..

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్, ఎంపీపీలు




**విస్సన్నపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి చక్రాణి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పీఎం వనజాక్షి రాజేష్, ఎఫ్ఎసి ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ పింఛన్ పొందుతూ ఉన్న భర్త చనిపోయిన కుటుంబంలోని భార్యకు పౌజు కేసుగా పింఛన్ అందించటం ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమేనని ఆమె అన్నారు.

## పౌజ్ పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు



**విస్సన్నపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నాలుగవ వార్డులో పౌజ్ పింఛన్లను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తోడుగా ఉండే భర్త మరణించడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మాలాంటి వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ద్వారా చంద్రన్న అందించే ఆర్థిక సాయం మరువలేనిది మహోన్నతమైనదని వితంతువు ఆడపడుచులు తెలియజేశారు.

## బి.ఎస్ ఎన్ ఎల్ - సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ కేవలం రూపాయికే



**గుంటూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజీలు మరియు ఉచిత సిం కార్డు ఇవ్వబడుతుందని, ఎం.యస్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ సప్పరపు శ్రీధర్ ఒక ప్రకటన లో తెలియజేశారు. సిమ్ కార్డు కావలసిన వారు దగ్గర లోని బి.యస్.యన్.యల్ సేవ కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు రూట్ టు రైజ్...

● ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలి ● ఒంగోలు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ






**మచిలీపట్నం/ఒంగోలు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** చిన్ననాటి నుంచే పిల్లల బాధ్యతలను తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా తీసుకోవాలి. వారి ఆలోచన విధానంను గమనిస్తూ వారిని ప్రోత్సహిస్తూ ఉండాలి. ఒకవేళ తెలియక వేరే మార్గాలలో ఆలోచనలు చేస్తూ ఉంటే తల్లిదండ్రులు దగ్గర కూర్చోబెట్టుకొని అన్ని విషయాలను విడమర్చి చెప్పాలి. ఈ విధంగా తల్లిదండ్రులు తమ బిడ్డలను తీర్చిదిద్దుతూ ఉంటే ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. పిల్లలు సక్రమమైన ఆలోచనలతో ముందుకెళుతూ భవిష్యత్తులో ఉన్నతులుగా నిలుస్తారు. విద్యార్థి దశ నుండే విద్యార్థునులు, విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును కలిగించడానికి, నిరాశ్రయులైన మహిళలకు ఆసరా కలిగించడానికి ఉమెన్స్ త్రైవ్ ఫౌండేషన్, రూట్ టు రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రషీదా బేగం షేక్ ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కువైట్ లో ఉద్యోగం చేస్తున్న రషీదా బేగం ఆలోచనలన్నీ విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తుపై అణగారిన మహిళలు జీవితంలో ఏ విధంగా స్థిరపడతారు అన్న నిరంతర ఆలోచనల నుంచి పుట్టిందే ఈ ఆర్గనైజేషన్లు. ఆమె స్థిరమైన అభిప్రాయాలను తెలుసుకున్న పలువురు మేధావులు, ఉన్నతాధికారులు, విద్యావంతులు, డాక్టర్లు, మహిళలు మద్దతు పలికారు. రషీదా బేగం షేక్ ప్రారంభించిన ఫౌండేషన్లకు అతి తక్కువ కాలంలోనే దాదాపు 5 లక్షల మంది సభ్యులుగా చేరారు. అందులోంచి తొమ్మిది మందిని ఆమె డైరెక్టర్లు గా నియమించారు. ఈ నేపథ్యంలో రూట్ టు రైజ్ త్రైవ్ ఫౌండేషన్ గురించి రషీదా ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీని కలిసి విద్యార్థుల భవిష్యత్తును గురించి తను స్వయంగా సిద్ధం చేసిన పథకాలను గురించి వివరించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల భవిష్యత్తుకు ఇటువంటి ఆలోచనలే ముఖ్యమని తలంచారు. వెంటనే పలు పాఠశాలలో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. జూన్ 17న ఒంగోలులో డి.ఎం.ఆర్. మున్సిపల్ హైస్కూల్లో రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఒక అద్భుతమైన కెరీర్ గైడెన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ, ఎస్పీ అశోక్ బాబు, నోడల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు విశేష సహకారం అందించారు. దాదాపు 200 మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 15 విభాగాలకు ప్రాతినిధ్యం వహించే స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం, పోలీసు శాఖ, ఆర్మీ విభాగం, ఆరోగ్య, ట్రాఫిక్, హైజెనిక్స్, ఉమెన్ చిల్డ్రన్ వెల్ఫేర్, ఇంజనీరింగ్ శాఖలతో పాటు పలు శాఖలు పాల్గొన్నాయి. న్యాయవాదులు కూడా విచ్చేసి భాగస్వాములయ్యారు. నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థి, విద్యార్థునులకు వివిధ విద్యా మార్గాలు, ఉద్యోగ అవకాశాలు, లైఫ్ స్టైల్ తదితర అంశాలపై సమగ్ర అవగాహనను రషీదా బేగం షేక్ కల్పించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలకు ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తూ ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు జరగాలన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ విద్యార్థులతో కలిసిపోయి తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకొని ఆత్మీయులయ్యారు. ఈ కార్యక్రమంలో రూట్ టు రైజ్ త్రైవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రషీదా బేగం షేక్ తో పాటు డైరెక్టర్లు కావూరు లక్ష్మీ వరప్రసాద్, అబ్దుల్ రఫీ, దిలీప్ రెడ్డి, అమిత్ బాబు (కో ఫౌండర్), వడ్లమూడి రాధ, అశ్విని రెడ్డి, కావూరి ప్రసన్నలక్ష్మి, వనిత, ఎస్ ఆర్ దేవి, మహినూర్, తేజోవతి, ప్రభుజ్యోతి, శ్రీనివాస రావు, ఇంబ్రాన్ షేక్, జయమ్మ తదితరులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థుల సందేహాలను సందేశాత్మకంగా తీర్చారు.

# ఘనంగా కలపాల వెంకటరమణ జన్మదిన వేడుకలు







**గన్నవరం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గన్నవరం లో ప్రముఖ న్యాయవాది కలపాల వెంకటరమణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎప్పుడు ప్రజా సేవలో ఉండే న్యాయవాది తన పుట్టినరోజు నాడు పేద ప్రజలుకు సాయం చేసి అండగా నిలిచారు. ఈరోజు తనపుట్టినరోజు సందర్భంగా తన తల్లి కీశే. రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మిభాయి ట్రస్ట్ పేరు మీద 50 మంది సింగిల్ పేరెంట్ విద్యార్థుల కు చదువు కునేందుకు ప్రతి ఒక్కరికి 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న ప్రముఖ న్యాయవాది. అంతే కాకుండా నియో జకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్న అనాధ శరణాలయాలకు, వృద్ధాశ్రమాలకు తన వంతు సాయం గా దుస్తులు, పండ్లు, బియ్యం, పంపిణి చేసి, పేద ప్రజలకు పేద విద్యార్థుల కు బస్ పాస్ లు పంపిణి చేసి పేద వారికి సహాయం చేయడం లో ఉన్న ఆనందమే వేరు అం టున్న కలపాల వెంకటరమణ. వెంకటరమణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు గన్నవరం నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి భారీగా తరలి వచ్చిన అభిమానులు. శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్య నాయకులు మాజీ ఏ ఎం సి చైర్మన్ పొట్లూరి బసవరావు గన్నవరం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరావు, జాస్తి ఫణి, ముస్తాబాద్ టీడీపీ నాయకులు కంచర్ల మురళీ, శివ, మండవ అన్వేష్, కొండేటి కొండ, నిడమర్తి బుజ్జారావు, నల్లమోతు రమేష్, కె వి ఆర్ కిషోర్ బట్టు రిషి పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు , నాయవాదులు తదితరులు పాల్గొని ప్రముఖ న్యాయవాది కలపాల వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# యువత ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి: ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** యువతకు ఉపాధి కల్పిస్తూ రైతులు ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం పండూరు గ్రామంలో వ్యవసాయ శాఖ సహకారంతో కొనుగోలు చేసిన వ్యవసాయ డ్రోన్ ను రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ఆధునిక పరికరాలు వినియోగిస్తూ సాగు లో వృద్ధి సాధించేందుకు ఉపయోగపడతాయన్నారు. తిమ్మాపురం యూనియన్ బ్యాంక్ వారి సహకారంతో ఈ డ్రోన్ కొనుగోలు చేసినట్లు, ఐదుగురు సభ్యులుగా ఏర్పడి గ్రామ సభ తీర్మానం ద్వారా ఎంపికైన వారు రెండు లక్షలు పెట్టుబడి పెడితే మిగిలిన ప్రభుత్వం ద్వారా అందజేస్తామని తెలిపారు.కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలంలో నాలుగు డ్రోన్ లు,రూరల్ మండలం లో ఒకటి మంజూరు అయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు,బ్యాంకు అధికారులు,కాకినాడ రూరల్ అగ్రికల్చర్ ఆఫీసర్,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి..

- ప్రజాసమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి



**ఏలూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నగరంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ప్రాంతాల్లో స్థానిక సమస్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అడిగితెలుసుకున్నారు. శుక్రవారం ఆర్.ఆర్. పేట, గుబ్బల వారి వీధుల్లో పర్యటించిన కలెక్టర్ ప్రజలతో నేరుగా మాట్లాడి మంచినీటి సదుపాయం, డ్రైయిన్ల నిర్వహణ, కార్పోరేషన్ నుంచి రోజు చెత్త తీసుకువెళ్లుతున్నారా లేదా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనరు ఎ. భానుప్రతాప్, తహశీల్దారు గాయిత్రీ, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయుడు సోము, ఈతకోట శ్రీనివాసరావు, ఎస్. దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గద్వాల సోమన్న "కాంతి కిరణాలు" పుస్తకావిష్కరణ






**అనంతపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త బాలబంధు డా. గద్వాల సోమన్న రచించిన "కాంతి కిరణాలు" పుస్తకావిష్కరణ జిల్లా కేంద్ర గ్రంథాలయ సమావేశ మందిరం, అనంతపురంలో ఘనంగా జరిగింది.తెలుగు వెలుగు సాహిత్య సామజిక సేవా సంస్థ 5వ వార్షి కోత్సవం సందర్భంగా రచయిత,ప్రముఖ తెలుగు సాహిత్య విమ ర్శలు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి,ప్రముఖ జనప్రియ కవి శ్రీ ఏలూరి వెంగన్న,కవి, సాహిత్యవేత్త డా.పొట్లూరి హరికృష్ణ, ఆ సంస్థ అధ్యక్షులు టి. వి.రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అమరనాథ రెడ్డి ల మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద పుస్తకావిష్కరణ చేసి, పరిచయం చేయడం విశేషం. అనంతరం ఈ పుస్తకాన్ని టి. వి. రెడ్డి దంపతు లకు అంకితమిచ్చారు.అత్యల్ప కాల వ్యవధిలో 76 పుస్తకాలు ముద్రించి,పలు చోట్ల ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న కవి రవి గద్వాల సోమన్న విశేష కృషికిగాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులూ,తెలుగు వెలుగు సంస్థ కార్యవర్గము మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. 'కాంతి కిరణాలు 'కృతికర్త గద్వాల సోమన్నను పాఠశాల హెడ్మాస్టర్ ఏ. జాన్సన్,తోటి ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులువిద్యార్థులు అభినందించారు.

## పలు ప్రాంతాలలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ ) బందరు బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని పలు ప్రాంతాలలో శుక్రవారం నుంచి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 7వ తేదీ వరకుఆయా సెక్టార్ల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తాళ్లపాలెం సెక్టారు పరిధిలోని బోట్లవాని పాలెం అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను తొలిరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎన్ నిర్మల ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల ప్రాసస్త్యాన్ని గురించి వివరించారు. ముఖ్యంగా ముర్రిపాలు వలన బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి తల్లులు గర్భిణులకు అవగాహన కల్పించారు. బిడ్డకు పాలు పట్టించే విధానం గురించి కూడా తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎం సుధారాణి అంగన్వాడి టీచర్ పేపేటి ఉమా సుశీల ఎం ఎల్ హెచ్ పి చంద్రిక పాఠశాల ఉపాధ్యాయులు తల్లులు గర్భిణీలు పాల్గొన్నారు.. అలాగే బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని చెన్నూరు గ్రామంలో కూడా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతి గీత కుమారి తదితరులు పాల్గొన్నారు

# పోలీసు కానిస్టేబుల్ ఫలితాలలో 'శ్యామ్' విజయభేరి



**కాకినాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పోలీసు కానిస్టేబుల్స్-2025 ఫలితాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలతో విజయభేరి మోగించారని శ్యామ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ జి.శ్యామ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా శుక్రవారం ప్రకటించిన పోలీసు కానిస్టేబుల్ ఫలితాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు సంచలన విజయాలతో ప్రభంజనం సృష్టించారు. సివిల్ కానిస్టేబుల్స్ విభాగంలో 168/200 మార్కులతో జి.నానాజీ (రి.నెం. 4434322-విశాఖపట్నం) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. సివిల్ కానిస్టేబుల్స్ మహిళల విభాగంలో 159/200 మార్కులతో జి. రమ్య మాధురి (రి.నెం. 4318582- విజయనగరం) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఎపీఎస్పీ విభాగంలో కూడా 144.5/200 మార్కులతో యం.అచ్యుతరావు (రి.నెం.4008213-విశాఖపట్నం) స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు కలిపి 6014 ఉద్యోగాలకు గాను ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు దాదాపు 4005కు పైగా ఉద్యోగాలను మా వద్ద ఆఫ్లైన్, ఆన్లైన్ కోచింగ్,టెస్టు సిరీస్,మెటీరియల్ ప్రోగ్రామ్ ద్వారా విజయం సాధించారు. సివిల్ పోలీసు కానిస్టేబుల్ విభాగంలో గల 3504 పోస్టులకు గాను 2225 పోస్టులు,ఎపీఎస్పీ విభాగంలో గల 2510 పోస్టులకు గాను 1780 పోస్టులు సాధించి ఒకే ఉద్యోగ నోటిఫికేషన్లో 67% పైగా ఉద్యోగాలు కైవసం చేసుకున్న సంస్థగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ రికార్డు సృష్టించింది. మా ఆఫ్లైన్, ఆన్లైన్ క్లాసు లతో పాటు 4 సంవత్సరాల పాటు నిరంతరాయంగా మేము నిర్వహించిన మోడల్ టెస్ట్ సిరీస్, మా ప్రామాణిక మెటీరియల్ తో మా విద్యార్థులు ఈ అద్భుత విజయాన్ని సాధించారని తెలియజేయడానికి గర్విస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలను మేము వినమ్రంగా స్వీకరిస్తున్నాము. ఈ ఫలితాలు మాలో స్ఫూర్తిని నింపి మా బాధ్యతను మరింతగా పెంచాయని భావిస్తున్నాము. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న పేద,మధ్యతరగతి తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వారి పిల్లలను పోలీసులుగా తీర్చిదిద్దే బాధ్యతను మా శ్యామ్ ఇనిస్టిట్యూట్ కి అప్పగించారు. ఆ బాధ్యతను మేము అత్యంత నిబద్ధతతో నిర్వహించాము. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతను కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము. మా శిక్షణపై నమ్మకం ఉంచి కష్టపడి చదివి విజయం సాధించిన ప్రతీ విద్యార్థికి, వారి తల్లితండ్రులకు మా అధ్యాపక,అధ్యాపకేతర బృందానికి అభినందనలు తెలియజేస్తున్నాము.అదేవిధంగా ఒకటి, రెండు మార్కుల తేడాతో ఉద్యోగం అందుకోలేకపోయిన విద్యార్థులు నిరుత్సాహపడవద్దు మరియు ఆశ కోల్పోవద్దు.మీకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా నోటిఫికేషన్లను విడుదల చేశాయి.మరో పోలీసు నోటిఫికేషన్ త్వరలోనే ప్రకటిస్తామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలియజేశారు. మీరు మీ ప్రయత్నాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తే తప్పక ఉద్యోగం సాధిస్తారు. కానిస్టేబుల్ పరీక్షా ఫలితాలను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు రిక్రూట్మెంట్ బోర్డుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,హోం మంత్రి వంగలపూడి అనిత, అధికారులందరికీ విద్యార్థుల తరపున, శ్యామ్ ఇనిస్టిట్యూట్ తరపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకుంటున్నాము. 2023 ఆంధ్రప్రదేశ్ సబ్-ఇన్స్పెక్టర్ ఫలితాలలో స్టేట్ టాపర్ ఎ.రామచంద్రారెడ్డి (ప్రకాశం) 288/400 మార్కులు, స్టేట్ మహిళా టాపర్ గా ఎల్. కృష్ణవేణి (విజయనగరం) 273/400 మార్కులు సాధించారు. మొత్తం 411 సబ్-ఇన్స్పెక్టర్ పోస్టులకు గాను 343 పోస్టులతో (83%) రికార్డు సృష్టించినట్లు శ్యామ్ తెలిపారు. మహిళా సబ్-ఇన్స్పెక్టర్ పోస్టులు మొత్తం 104కు గాను 76 పోస్టులు శ్యామ్ ఇనిస్టిట్యూట్ అభ్యర్థులు సాధించామన్నారు.అన్ని జోన్లలో పురుష, మహిళా విభాగాలలో టాపర్స్ శ్యామ్ ఇనిస్టిట్యూట్ అభ్యర్థులే నిలిచినట్లుగా తెలియజేశారు. 2023 తెలంగాణ సబ్-ఇన్స్పెక్టర్ ఫలితాలలో 276/400 మార్కులతో జి. రాజగోపాల రెడ్డి స్టేట్ టాపర్తో పాటు 31 ఉద్యోగాలు సాధించినట్లుగా తెలిపారు.ఇంకా 2023 తెలంగాణ పోలీసు కానిస్టేబుల్ ఫలితాలలో 155/200 మార్కులతో కె.భానుప్రకాష్ స్టేట్ టాపర్ తో పాటు 310కి పైగా సెలెక్షన్స్ సాధించారని తెలిపారు.


దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 139 | ది. 2-8-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 139 | Date : 2-8-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## కానిస్టేబుల్ ఫలితాల్లో అర్హత సాధించిన వారికి అభినందనలు -హోంమంత్రి అనిత



**మంగళగిరి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో 6, 100 పోలీస్ కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఫలితాలను డీజీపీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగిందని హోంమంత్రి అనిత తెలిపారు. 168 మార్కులతో ప్రథమ స్థానంలో గండి నానాజీ, 159 మార్కులతో రెండవ స్థానంలో రమ్య మాధురి, మూడో స్థానంలో 144.5 మార్కులతో మెరుగు అచ్యుతరావు నిలిచారు. తుది ఫలితాల్లో అర్హత సాధించిన వారికి హోంమంత్రి అనిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆర్.కే.మీనా పాల్గొన్నారు.

# మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్

- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం... 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తాం
- ఘరానా మోసగాడు జగన్
- మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
- జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన చంద్రబాబు





**జమ్మలమడుగు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు. చంద్రబాబు మాట్లాడుతూ... "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫింఛన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు.



**చెడగొట్టడం తేలిక..నిలబెట్టడమే కష్టం..** 'దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు.

**నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు..** 'రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### రేసులో ఉన్నది వీళ్లే..?




**న్యూఢిల్లీ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన దేశ అత్యున్నత స్థానం ఉపరాష్ట్రపతి పదవి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా షెడ్యూల్ ప్రకటించింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ నిర్వహించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ కొనసాగుతుంది. అదే రోజు కౌంటింగ్ ఉండనుంది. ఇందుకు సంబంధించి ఈ నెల 7న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల సమర్పణకు ఆగస్టు 21న తుదిగడువు, ఆగస్టు 22 వరకూ పరిశీలన ఉంటుంది. నామినేషన్ ఉపసంహరణకు ఆగస్టు 25 వరకూ గడువు ఇచ్చారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. దీంతో ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ఆయన రాజీనామాతో దేశంలో అత్యున్నత స్థానం ఖాళీ అయ్యింది. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది.

**ఉపరాష్ట్రపతి రేసులో..** తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ , కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా లేదంటే ఢిల్లీ ఎల్జీ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చనడుస్తోంది. అయితే, ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరుకూడా రేసులోకి వచ్చింది. దీంతో ఈ పదవి చేపట్టబోయేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.

## క్రీడా రంగానికి మార్గదర్శిగా తెలంగాణ

- ఘన వారసత్వానికి కొనసాగింపు.. మెరుగైన భవిష్యత్‌కు బాటలు...
- మౌలిక వసతుల అభివృద్ధి.... క్రీడాకారులకు ప్రోత్సాహకాలు
- ఒలింపిక్స్ పతకాల సాధనే ధ్యేయంగా అడుగులు
- నేడు క్రీడా పాలసీని ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- గగన్ నారంగ్, పుల్లెల గోపీచంద్, అభినవ్ బింద్రా, అంజుబాబీ తదితరులతో చర్చాగోష్టులు



**హైదరాబాద్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** దేశ క్రీడా రంగానికి దిక్సూచిగా... ఒలింపిక్స్ పతకాల వేటకు ఆట మైదానంగా.... భావి క్రీడాకారులకు మార్గదర్శిగా... ఘనమైన గత వారసత్వపు పరిమళాలను మరింతగా వ్యాపింపజేసేందుకు హైదరాబాద్ వేదిక కాబోతోంది. ప్రతి క్రీడాకారునిలో ప్రతిభకు మరింతగా సానబెట్టి విశ్వ వేదికపై మన క్రీడాకారులు దేశ పతాకాన్ని గర్వంగా ఎగుర వేసేందుకు వీలుగా వారికి అవసరమైన వసతులు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం క్రీడా విధానాన్ని (స్పోర్ట్స్ పాలసీ) రూపొందించింది. ప్రముఖ క్రీడాకారుల సమక్షంలో గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ క్రీడా విధానాన్ని శనివారం ఆవిష్కరించనున్నారు. కోటి జనాభా లేని దేశాలు ఒలింపిక్స్‌లో నాలుగైదు బంగారు పతకాలు దక్కించుకుంటుంటే వంద కోట్ల పైచిలుకు జనాభా ఉన్న మన దేశం మాత్రం ఒక్క స్వర్ణ పతకం గెలుచుకోవడం కష్టమవుతోంది.. దశాబ్దాలుగా ప్రభుత్వాలు సరైన క్రీడా పాలసీని రూపొందించుకోకపోవడం... క్రీడాకారులు, కోచ్‌లకు సరైన ప్రోత్సాహం కల్పించకపోవడం, మౌలిక వసతులు లేకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైంది. దీనిని సమూలంగా మార్చేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. అందుకే తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని రూపొందింపజేశారు.

**తెలంగాణ ఘన చరిత్ర....** క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నిస్, చదరంగం వంటి క్రీడల్లో తెలంగాణకు ఘనమైన చరిత్ర ఉంది.. 2002 నేషనల్ గేమ్స్, 2024 ఇంటర్ కాంటినెంటల్ కప్ వంటి పెద్ద ఈవెంట్లకు తెలంగాణకు ఆతిథ్యమిచ్చింది. ఈ నేపథ్యంలో ఈ ఘన వారసత్వాన్ని కొనసాగిస్తూనే మరింతగా తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చాటేలా నూతన పాలసీకి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది.

## కొత్త బార్ పాలసీపై మంత్రుల బృందం కీలక భేటీ

### -ఆగస్టు 31తో ముగియనున్న ప్రస్తుత పాలసీ గడువు




**అమరావతి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ప్రస్తుత బార్ పాలసీ గడువు ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో, నూతన ఎక్సైజ్ విధానంపై మంత్రుల బృందం శుక్రవారం ఒక కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరి ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయం నుంచి హైబ్రిడ్ మోడ్‌లో జరిగిన ఈ సమావేశంలో రాబోయే కొత్త బార్ పాలసీ రూపకల్పన పై లోతైన చర్చ జరిగింది. సమావేశానికి ఎక్సైజ్, ఖనిజ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సెర్ప్ మరియు ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ప్రస్తుతం అమలులో ఉన్న 2022%-%25 బార్ పాలసీపై సమగ్రంగా వివరించారు. ప్రస్తుత పాలసీ క్రింద రాష్ట్రంలో 840 స్టాండలోన్ బార్లు, 50 స్టార్ హోటల్స్, మైక్రోబ్రూరీస్ లాంటి సంస్థలకు లైసెన్సులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే 44 బార్ లైసెన్సులు గడువు ముగిసిన తర్వాత రిన్యువల్ కాలేదని తెలియజేశారు. పక్కటి రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ మరియు కేరళల బార్ విధానాలపై పోలికలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. సాధారణ పరిపాలన (రాజకీయం), ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా వివిధ సంఘాల నుంచి వచ్చిన అభిప్రాయాలను మంత్రులకు వివరించారు. రాష్ట్ర వైన్ డీలర్లు, స్టార్ హోటల్‌ల అసోసియేషన్‌లు, హోటల్ యజమానుల సమాఖ్యల నుండి వచ్చిన వినతులను సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు. గతంలో పాటించిన బార్ లైసెన్సింగ్ విధానాలు, వాటి ప్రభావం, కొత్త విధానాల్లో ఆర్థిక ప్రయోజనాలు ఎలా ఉండబోతున్నాయన్నదాని గురించి వివరించారు. మంత్రులు తమ సూచనలు, ఆలోచనలు ప్రస్తావించారు. ప్రస్తుత షాపు పాలసీ అమలుపై సమాచారం కోరడంతో పాటు, టూరిజం శాఖతో సమన్వయం కల్పించి, పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా పాలసీ రూపొందించాలని సూచనలు వచ్చాయి. కొత్త పారిశ్రామిక కారిడార్లలో బార్లకు చేయాల్సిన మార్పులు కూడా చర్చకు వచ్చాయి. యువ పారిశ్రామికవేత్తలు కొత్తగా రంగంలోకి రావడాన్ని ప్రోత్సహించే విధానాలు తీసుకురావాలని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సూచనల ఆధారంగా బార్ పాలసీకి తుది రూపం ఇవ్వడానికి ఎక్సైజ్ శాఖ మరింతగా ఆలోచించి, పాలసీ రూపకల్పనను ముందుకు తీసుకెళ్తుందని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. తదుపరి సమావేశంలో నూతన విధానాన్ని సమీక్షించి, తుది నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు. ఈ సమావేశానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అదనపు కమిషనర్ దేవకుమార్, జాయింట్ కమిషనర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ప్రారంభోత్సవంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్
- ఎస్ఎస్ కన్వెన్షన్‌లో మూడు రోజుల సదస్సు ప్రారంభం
- దక్షిణాది రాష్ట్రాల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరు






**విజయవాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ 44వ వార్షిక సదస్సు నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరిరావు. ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య చికిత్సా విధానాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నవీన ఔషధాల గురించి అవగాహన పెంపొందించుకునేందుకు ఈ సదస్సు చక్కటి వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు లభించేలా కృషి చేయాలని, మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు వైద్య చికిత్సలను చేరువ చేయాలని పిలుపునిచ్చారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సును నిర్వహిస్తున్న ఆంధ్రదేశ్ నెఫ్రాలజీ సొసైటీకి అభినందనలు తెలియజేశారు. దక్షిణాది రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన ఈ సదస్సు ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. సదస్సుకు ఆర్గనైజింగ్ చైర్మన్ గా వ్యవహరించిన ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న మాట్లాడుతూ, నెఫ్రాలజీ వైద్య విభాగానికి సంబంధించి ఆధునిక చికిత్సా విధానాలు, చికిత్సల్లో ఎదురయ్యే సవాళ్లు, నూతన ఆవిష్కరణల గురించి సదస్సులో చర్చిస్తామని అన్నారు. ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నెఫ్రాలజీ చికిత్సలను అందించేందుకు, ఆధునిక వైద్య చికిత్సలకు సంబంధించి వైద్యులు నైపుణ్యత పెంపొందించుకునేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి 600 మందికి పైగా ప్రతినిధులుపాల్గొన్న ఈ సదస్సులో వివిధ అంశాలపై నిపుణులు ప్రసంగిస్తారు. కార్యక్రమంలో ఐఎస్ఎన్ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డాక్టర్ జి. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేనో సిట్టింగ్ ఎంపీని.. బెయిల్ మంజూరు చేయండి

### -జడ్జి ఎదుట మిథున్‌రెడ్డి రిక్వెస్ట్



**విజయవాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** లిక్కర్ కేసులో అరెస్టైన వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి.. ఏసీబీ న్యాయమూర్తి ఎదుట ఇవాళ ఓ విన్నపం చేశారు. శుక్రవారం బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా.. "నేను మూడుసార్లు ఎంపీగా చేశా. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్నా. నేను ఎలాంటి స్కాం చేయలేదు. ఇది ఒక అక్రమ కేసు. నేనెం దేశం విడిచి ఎక్కడికీ పారిపోను. నాకు బెయిల్ మంజూరు చేయాలి" అని కోరారాయన. ఇదిలా ఉంటే.. వైఎస్సార్‌సీపీ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందనే అభియోగాల మీద వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్నారీయన. జులై 20వ తేదీన సిట్ విచారణకు హాజరైన మిథున్‌రెడ్డిని.. ఏడుగంటల పాటు అధికారులు విచారించారు. ఆపై రాత్రి సమయంలో అరెస్ట్ చేశారు. ఏసీబీ కోర్టు ఆగస్టు 1 దాకా రిమాండ్ విధించింది. ఆ రిమాండ్ నేటితో ముగియనుంది. ఇదిలా ఉంటే.. మిథున్‌రెడ్డి అరెస్ట్‌ను వైఎస్సార్‌సీపీ రాజకీయ కక్షసాధింపుగా అభివర్ణిస్తోంది. జరగని స్కామ్ జరిగినట్లుగా తప్పుడు ఆధారాలు, సాక్ష్యాలు, వాంగ్మూలాలతో తమ కీలక నేతలను వేధింపులకు గురి చేస్తోందని కూటమి ప్రభుత్వంపై మండిపడుతోంది.

# ఎడిటోరియల్

## అన్నదాతకు అక్కడ ముహూర్తం

అన్నదాతా సుఖీభవ అన్నది మంచి పేరు. ఆ పేరుకు సార్ధకత చేసేలా టీడీపీ ప్రభుత్వం అత్యంత ఘనంగా ఈ పధకాన్ని ప్రారంభించబోతున్నది. . ఆగస్టు 2వ తేదీన ఈ పథకం అమలు చేస్తున్నారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా రైతుల ఖాతాలో సాయం మొత్తాన్ని వేయబోతున్నారు. దాంతో టీడీపీ కూటమి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకుంది. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2 నుంచి అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారు. ప్రకాశం జిల్లా దర్శిలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లుగా ఆయన అంటున్నారు.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన ద్వారా ఇచ్చే ఆరు వేల రూపాయల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14,000 రూపాయలను ఈ పథకం ద్వారా అందిస్తామని పేర్కొన్నారు. మొదటి విడతలో రాష్ట్రం వాటా 5,000 రూపాయలు, కేంద్రం వాటా 2,000 రూపాయలు వంతున ఆగస్టు 2న విడుదల కానున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని 46,85, 838 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకంతో లబ్ది చేకూరనుందని అన్నారు. ఈ పథకం కోసం 2,342. 92 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిందని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆలస్యం అయినా కానీ ఏడు వేల రూపాయలు ఏకంగా ఒక్కో రైతు ఖాతాలో పడబోతున్నాయి. ఖరీఫ్ సీజన్ మధ్యలో ఉంది కాబట్టి ఇది ఎంతో కొంత ఆర్ధికంగా ఆశగా ఉంటుంది. అయితే కూటమి ప్రభుత్వం తానే 20 వేల రూపాయలను ఇస్తామని చెప్పి ఇపుడు అందులో ఆరు వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పథకం మీద పెడుతోంది అన్నది రైతులలో అసంతృప్తిగా ఉండే అవకాశం ఉంది అంటున్నారుఅన్నదాత పథకం అందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి డిమాండ్ చేస్తున్నారు 2024లో చూస్తే ఏపీలో 53 లక్షల మంది రైతులు ఉన్నారని కానీ కూటమి లెక్కలు చూస్తే 46 లక్షల మంది రైతులకే ఇస్తున్నారు అని ఆయన అంటున్నారు. అలా కాకుండా మొత్తం అందరికీ ఇస్తేనే కూటమి పెద్దలు మాట నిలబెట్టుకున్నట్లు అని అంటున్నారు. ఏడు లక్షల మందిని లెక్కల నుంచి ఎలా తప్పిస్తారు అని ఆయన ప్రశ్నిస్తున్నారు. కౌలు రైతులకు కూడా ఈ పథకం అందించాలని ఆయన కోరుతున్నారు అంతే కాదు గత ఏడాది ఇవ్వలేదు కాబట్టి ఆ ఏడాదికి కూడా కలుపుకుని మొత్తం 40 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్రంతో ఏ మాత్రం ముడి పెట్టరాదని అంటున్నారు. బాబు రైతు వ్యతిరేకి అని విపక్షాలూ అంటూ ఉంటాయి. అయితే ఏకంగా వేలాది కోట్ల రూపాయలను ఒకేసారి రైతుల ఖాతాలో వేయడం ద్వారా టీడీపీ వారి పక్షం తాము ఉన్నామని చాటి చెప్పినట్లు అయింది అని అంటున్నారు. పైగా వ్యవసాయం పండుగ చేయడానికే సూపర్ సిక్స్ లో ఈ పథకాన్ని పెట్టారు అని అంటున్నారు. మరి దర్శి వేదికగా చంద్రబాబు ఏ రకమైన ప్రకటన చేస్తారో రైతుల మనసు దోచేలా ఆయన స్పీచ్ ఎలా ఉండబోతోందో చూడాల్సిందే అని అంటున్నారు.



## పాడి రైతులకు దాణా పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పశు వైద్యశాలలో ఎస్సీ పాడి రైతులకు 50 శాతం సబ్సిడీ మీద సమీకృత దానాలు శుక్రవారం పంపిణీ చేశారు కార్యక్రమాన్ని కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ బి స్వాతి అయ్యప్ప మాట్లాడుతూ ఎస్సీ పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా సూచించారు. ఈ వర్షాకాలంలో పశువులకు గురక వ్యాధి రాకుండా ఉండటానికి టీకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు గాంధీ,ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అఫ్సర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రకాష్, జనసేన పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు చేరుకుమల్లి సురేష్, దొడ్డాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ చేసిన రావి పెంచల రెడ్డి



**చేజర్ల ఆగస్టు 01 (వార్తాప్రభ)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శుక్రవారం చేజర్ల మండల కేంద్రంలోని నూతనంగా మంజూరైన 14 పెన్షన్లను నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచల రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే చేజర్ల మండల టిడిపి సీనియర్ నాయకులు రావి లక్ష్మీ నరసారెడ్డి మండల టిడిపి అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ ఈ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల పెద్ద చెరువు చైర్మన్ అరవ గోపిరెడ్డి బీసీ సెల్ నాయకులు రంపాటి ప్రసాద్ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా లక్ష మందికి స్పౌజ్ పింఛన్లు మంజూరు : యార్లగడ్డ



**గన్నవరం : ఆగస్టు1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 1.09 లక్షల మంది వితంతువులకు స్పౌజ్ పింఛన్లను ఈనెల నుండి పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో శుక్రవారం ఉదయం కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పింఛన్లను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా లబ్ధిదారులు అందించారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. లబ్ధిదారులను, స్థానికులను ఆప్యాయంగా పలకరించిన యార్లగడ్డ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒకటవ తేదీ పబ్లిక్ హాలిడే అయితే ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము ఇంటి వద్దకు వెళ్లి అందిస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో 2,750 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోస పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్ష వైసీపీ కుట్రలు చేయడం శోచనీయమన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన ప్రతిపక్ష పార్టీ నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో గన్నవరం నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, పిఏసిఎస్ అధ్యక్షులు మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, గ్రామ టీడీపీ అధ్యక్షులు కడియాలా రాజశేఖర్, మల్లికార్జునరావు, జనసేన నాయకులు చీమాట రవివర్మ, ఎండిఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# నేడు( 2న) 'రమణీయం' గ్రంధావిష్కరణ సభ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నవ్యాంధ్ర రచయితల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 2న శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడ కొత్తపేట కెబిఎన్ కాలేజీ లైబ్రరీ రీడింగ్ హాలులో యేమినేని వెంకటరమణ రచించిన 'రమణీయం' పుస్తకావిష్కరణ సభ జరుగుతుంది. విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాసు జ్యోతి ప్రజ్వలనం చేసే ఈ సభకు సుప్రసిద్ధ రచయిత డా. యం.ప్రభాకర్ అధ్యక్షత వహిస్తారు. గౌరవ అతిధులుగా వెస్ట్ ఎమ్మెల్యే యలమంచిలి సుజనాచౌదరి, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, వ్యాపారవేత్త చెవుల ఆంజనేయులు, ప్రత్యేక అతిధులుగా ఎస్ కె పివివి విద్యాసంస్థల ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి.నారాయణరావు, వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ, శ్రీ గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్.సూర్యారావు పాల్గొంటారు. శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు తొలిప్రతిని స్వీకరిస్తారనినవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

# మట్టి బొమ్మలను వాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**మట్టి బొమ్మలను వాడండి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు బొమ్మల తయారీదారులు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు కుమ్మరి వీధిలో గల మట్టి వినాయకుడి ప్రతిమల తయారీదారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అక్కల రామ్మోహన్రావు (గాంధీ), మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మట్టి బొమ్మలు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి బొమ్మలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోగలుగుతామని అన్నారు. మట్టి బొమ్మలు త్వరగా నీటిలో కరిగిపోతాయని, దానివల్ల పర్యావరణానికి ఎటువంటి హాని జరగదని తెలిపారు. కొండపల్లి కి చెందిన సుంకర శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా కలకత్తా నుంచి గంగా నది మట్టిని, అక్కడ కళాకారులతో మట్టి ప్రతిమలను తయారు చేసి మన రాష్ట్రంలో పాటు, వివిధ రాష్ట్రాలకు, దేశాలకు ఈ బొమ్మలను ఎగుమతి చేస్తున్నారని అన్నారు. ఏటా లక్ష విగ్రహాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు.. ఈసారి వినాయక చవితి పండుగను అందరూ మట్టి బొమ్మలతోనే చేసుకోవాలని కోరారు. వివిధ రసాయనాలు, రంగులు చేసిన బొమ్మలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలలో వెలుగు నింపడమే నిజమైన సంక్షేమం,

**అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆండ్రాజు శ్రీనివాసరావు.**



**కలిదిండి ఆగష్టు 1 (వార్తా ప్రభ)** ప్రజల జీవితాలలో వెలుగు నింపడమే నిజమైన సంక్షేమమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కూటమి నేతలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 1,09,155 మంది వితంతువులకు స్పౌజ్ కేటగిరీ కింద పింఛన్ల మంజూరు చేసిందని తెలిపారు. గతంలో భర్త పెన్షన్ పొందుతూ మరణిస్తే భార్యకు వితంతు పెన్షన్ రావడానికి నెలల తరబడి సమయం పట్టేదని నేడు కూటమి ప్రభుత్వం తీసుకున్న స్పౌజ్ కేటగిరీ ద్వారా వెంటనే పింఛన్ మంజూరు చేసి ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీర బ్రహం,తిరుమాని పాండురంగారావు,కోకా తాతయ్య, కోపనాతి వెంకటేశ్వరరావు.ఒడుగు గణపతి.తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు.చాబత్తుల బెనర్జీ.కోపనాతి శంకర్. తిరుమణి నాగరాజు.పంచాయతీ కార్యదర్శి గంగా శంకర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి వీల్ చైర్ బహుకరణ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 43వ డివిజన్, ఏకలవ్య నగర్ కు చెందిన కనుమర్లపూడి భ్రమరాంబ ( 66 ) కు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో వీల్ చైర్ ను బహుకరించారు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో తో కలిసి అందజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయ శాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉపకరణాలను అందజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నిరూపిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జనసేన పార్టీ 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష వృద్ధురాలికి వీల్ చైర్ ను అందజేయాలని ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేయగా వీల్ చైర్ ను అందించారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు భ్రమరాంబకు వీల్ చైర్ అందించడంతో ఆవిడ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపింది.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు మైలవరపు కృష్ణ, మైలవరపు మాధురి లావణ్య, బొల్లేపల్లి కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ ఖాదర్, ముప్పా వెంకటేశ్వరావు,తమ్మిన లీలా కరుణాకర్, పత్తి నాగేశ్వరరావు, కరిముల్లా, షకీర్ ,తదితరులు పాల్గొన్నారు..

## మెరుగైన వైద్యం కోసం ఎల్ .ఓ .సీ అందజేత

**ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి అందజేసిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేశారు. 38వ డివిజన్ రావి చెట్టు ప్రాంతానికి చెందిన షేక్ ఫారుక్ (37) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో మాజీ కార్పొరేటర్ షేక్ అబ్దుల్ ఖాదర్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 1 లక్ష 80 వేల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు షేక్ అబ్దుల్ ఖాదర్, తమ్మిన లీలాకరుణాకర్,మైలవరపు కృష్ణ, మైలవరపు మాధురి లావణ్య, తిరుపతి అనూష,ముప్పా వెంకటేశ్వరావు, బొల్లేపల్లి కోటేశ్వరరావు,కరీముల్లాషకీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేకంలో పాల్గొన్న దారపనేని, రాయవరపు, పెండ్యాల



**కనిగిరి ఆగస్టు 1 వార్తా ప్రభ ప్రతినిధి**నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ తిరుపతి, తిరుమల వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో రెండవ శ్రావణ శుక్రవారం, నారసింహ వ్రతం సందర్భాన్ని పురస్కరించుకొని రాయవరపు వెంకటరత్నం, లక్ష్మీదేవి దంపతులు వారి మనవడు శివాన్ష్ జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం జరిపించారు. ఈ అభిషేకం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు పాల్గొని స్వామివారి అభిషేకం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభిషేకం కార్యక్రమంలో కాకొల్లు వారి పల్లె గ్రామస్తులు, కాకొల్లు గణేశ్వర రావు, గడిపూటి మురళి, దుగ్గినేని రామయ్య, శింగమనేని రవి దంపతులు, కాకొల్లు అంకయ్య దంపతులు, రాయవరపు వెంగమ్మ, వరమ్మ కాకొల్లు విజయ, పువ్వాడి జయమ్మ, శారద, మన్నెం విశ్వనాథ్, వేమూరి సురేష్ దంపతులు, దుగ్గినేని విజయ, శ్యామల, పులివర్తి శ్రీ లక్ష్మీ నారాయణమ్మ, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి) గురువయ్య, మట్లే రాహుల్ యాదవ్, యర సింగ్ రాయడు స్వామివారి అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నెర్నూరులో తల్లిపాలు వారోత్సవాలు

**ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టకరం.... సూపర్వైజర్ ఎం. పద్మ**



**చేజర్ల ఆగస్టు 01 (వార్తాప్రభ)** మండలంలోని నెర్నూరు గ్రామ పంచాయతీ నందు శుక్రవారం తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ ఎం.పద్మ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యతను గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా బిడ్డకు తాగించాలన్నారు. దీనివలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి బిడ్డకు సరిపోయేటట్లు తగినన్ని పోషకాలు ఉండడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే బిడ్డకు పట్టవలనని తెలుపుతూ డబ్బా పాలు ఎవ్వరు బిడ్డకు పట్టకూడద న్నారు. తల్లి తన బిడ్డకు పాలు ఇచ్చే విధానాన్ని తెలియజేస్తూ తల్లి పాలు త్రాగడం వలన బిడ్డ మెదడు బాగా చురుకుగా పనిచేస్తుందని తెలివిగా పిల్లలు తయారవ్వడానికి తల్లిపాలు శ్రేష్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పిహెచ్ఎన్ ఏఎన్ఎం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అమ్మ పాలే అమృతం




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానికనిమ్రా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా జూపూడి గ్రామంలో గర్భిణీ, ప్రసవం అయినా స్త్రీలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వివరించారు. తల్లిపాల ద్వారా వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని, కావున పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని సూచించారు. తల్లులకు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్రా ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది.



**మచిలీపట్నం ఆగస్టు1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలుపరుస్తుందని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే వెంకట గురునాథ్ దుర్గాప్రసాద్ (కుంచే నాని) పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలోని మచిలీపట్నం మండలం అరిసెపల్లి గ్రామంలో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను, రూ.10 లక్షలతో వాటర్ ప్లాంట్ మరమ్మతు పనులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. అంతేకాకుండా 8 మంది అర్హులైన వారికి కొత్తగా మంజూరైన పింఛన్లు వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వర రావు, వైస్ ఛైర్మన్ చిలంకుర్తి పిచ్చయ్య ,స్థానిక నాయకులు గళ్ళా తిమోతి, అమ్మిరెడ్డి శివ, రామదేను వేణు, లంకే శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఒక పత్రం కాదు...ఆత్మగౌరవ పత్రం

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**ఎల్.బి.నగర్,ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** రేషన్ కార్డు అనేది ఒక పత్రం కాదని, ఆత్మగౌరవ పత్రం అని, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తోందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజక వర్గం కర్మంఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్లో శుక్రవారం జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చాలంటే, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలని కూడా అనుకోలేదని అన్నారు. ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా, వివిధ సంక్షేమ పథకాల అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికీ 6 కిలోల బియ్యం అందిస్తోందని ఆయన అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం రూ.8 లక్షల



కోట్ల అప్పులు చేసినప్పటికీ, అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రతి ఇంటికి బియ్యం అందించే కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకుంటోందని అన్నారు. గత ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో, ప్రాంతాలు మారిన వారి పేర్లను రేషన్ కార్డుల నుండి తొలగించినప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజలు తమ కొడుకులు, కొడుకుల పిల్లలను కూడా రేషన్ కార్డులలో నమోదు చేస్తున్నామని చెబుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి వివరించారు. ఆరు హామీలకు సంబంధించి ఇప్పటికే ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మిగిలిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పురోగతికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు బడ్జెట్లో రూ.10,000 కోట్లు కేటాయించిందని, ఎల్బీ నగర్ నియోజక వర్గంలో మురుగు నీటి వ్యవస్థలు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా 200 కోట్లు కేటాయించిందని వివరించారు.నగరాన్ని నాలుగు దిశలకూ సులభంగా చేరుకోవడానికి ప్రభుత్వం ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటోందని, మెట్రో రైలుకు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలోని సంబంధిత శాఖ మంత్రిని పదేపదే కోరినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడం దురదృష్టకరమని మంత్రి అన్నారు. జిల్లా కేంద్రాలకు సులభంగా, సురక్షితంగా చేరుకోవడానికి ఔటర్ రింగ్ రోడ్డు నుండి ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, రెండేళ్లలో పూర్తి చేయబోతున్నామని మంత్రి వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలకు కృష్ణా, మంజీరా నదుల నుండి నీటిని తీసుకు వచ్చిందని, పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క చుక్క నీటిని కూడా తీసుకు రాలేదని ఆయన అన్నారు. గోదావరి జలాలను పూర్తి స్థాయిలో తీసుకురావడానికి ప్రస్తుతం కొత్త ప్రాజెక్టును చేపడతామని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోపు 65 వేల ఉద్యోగాలు సృష్టించామని, దీనితోపాటు రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకు వస్తున్నామని చెప్పారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.

## జెండా వెంకయ్య జయంతి




జాతి ప్రతిష్ఠకు చిహ్నం జెండా.జెండా జాతికి జీవగర్ర. మన దేశంలోజాతీయ పర్వదినాలలో ప్రతీ భారతీయుడూ జాతీయ జెండాని ఎగురవేసి విధిగా సాల్యూట్ చేసి గౌరవిస్తారు. ఎర్రకోటపై ఠీవిగా ఎగురుతున్న భారత జాతీయ జెండా అయిన త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య గారే. అందుకేనే ఈయనను జెండా వెంకయ్య అని భారతీయులు ప్రేమగా పిలుస్తారు. ఈయన 1876 ఆగస్టు 2 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని కృష్ణాజిల్లాలోని మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామంలో జన్మించారు. అలుపెరుగని జీవన యానానికి, దప్పిక తీరని జ్ఞానతృష్ణకు చెరగని ప్రతిక పింగళి.ఈయనప్రాథమిక విద్య చల్లపల్లిలోనూ, మచిలీ పట్నంలో చదివారు. కొలంబోలో సీనియర్ కేంబ్రిడ్జ్ పట్టా పొందారు. లాహోర్ లో ఆంగ్లో-వేదిక్ కళాశాలలో ఉర్దూ,జపాన్ భాషలను అభ్యసించారు.జపాన్ భాష నేర్చుకున్నందున జపాన్ వెంకయ్య అని కూడా పిలిచేవారు. బొంబాయి లో సైనిక శిక్షణ పొంది, ఆఫ్రికా వెళ్ళి బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. దీంతో బోయర్ వెంకయ్య అని కూడా పిలిచేవారు. బోయర్ యుద్ధసమయంలోనే మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఈయనకు పరిచయమయ్యారు. బోయర్ యుద్ధం నుండి తిరిగి వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్తాన్ లు పర్యటించి వచ్చాడు.మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో భూగర్భ శాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమా పొందారు. నెల్లూరులో మైకా ఖనిజంపై పరిశోధనలు చేశారు. బొగ్గు వజ్రంగా మారే ప్రక్రియను గూర్చి 'తల్లిరాయి' అనే పుస్తకాన్ని రచించారు.బందరు జాతీయ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు.ఈయన 1916లో 'భారతదేశానికి జాతీయ పతాకము' అనే గ్రంథాన్ని రచించారు.ఈ గ్రంథంలో ముప్పై రకాల పతాకాల నమూనాలను పొందుపరిచారు. 1921లో బెజవాడ లో నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలలో గాంధీజీ ఆదేశించారు.త్యాగానికి కాషాయ రంగు,పవిత్రతకు,శాంతికి తెలుపురంగు, అభివృద్ధికి ఆకుపచ్చ రంగు,పేదల పాలిటి పెన్నిధి గా నుసారం రాట్నం గుర్తుని ఉంచిన త్రివర్ణ పతాకాన్ని రూపొందించి చూపారు. 1921 ఏప్రిల్ 13 నాటి యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ ప్రత్యేకంగా పింగళి వెంకయ్య గారిని ప్రశంచించారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచన మేరకు రాట్నం స్థానంలో ఇరవై నాలుగు స్పోక్స్ కల్గిన అశోక్ ధర్మ చక్రాన్ని చేర్చారు. దీనినే స్థిరమైన జాతీయ పతాకముగా భారత రాజ్యాంగ సభచే 1947జులై 22న ఆమోదించబడి తొలిసారిగా పండిత జవహర్ లాల్ నెహ్రూ చేత ఎగురవేయబడి భారత పార్లమెంట్ పై రెపరెపలాడింది.భారత జాతీయ పతాకంని రూపొందించి జాతీయ స్థాయి ఖ్యాతినొందిన మహోన్నతుడైన పింగళి వెంకయ్య గారు జీవిత చరమాంకంలో తీవ్రమైన దుర్భర పేదరికం అనుభవించి, 86ఏళ్ళ వయసులో 1963 జులై 4న తుది శ్వాస విడిచారు. ఇంతటి కీర్తినార్జించిన పింగళి వెంకయ్య చిరస్మరణీయుడు. ముఖ్యంగా తెలుగు వాడవడం మనకెంతో గర్వకారణం.ఈయన వల్ల భారతదేశ చరిత్రపుటల్లో తెలుగు జాతికి గొప్ప స్థానం దక్కింది.

**-కొల్లాబత్తుల సూర్య కుమార్**

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్

***907.83 కేజీల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సీజు***

***3,45,700 రూపాయలు అపరాధ రుసుము వసూలు***



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 25 జూలై 2025 తేదీ నుండి 31 జులై 2025 వరకు మూడు సర్కిల్స్ పరిధిలో 907 .83 కేజీల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సీజు చేశారు. ?3,45,700 రూపాయలు అపరాధ రుసుము వసూలు చేశారు ప్రజారోగ్యం సిబ్బంది. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. సురేష్ బాబు మూడు సర్కిల్ పరిధిలోను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ల రైడ్ నిర్వహించారు ప్రజారోగ్య సిబ్బంది. అందులో భాగంగా సర్కిల్ 1 లో 3 టీములు సర్కిల్ 2 లో మూడు టీములు సర్కిల్ 3 లో 4 టీములు మొత్తం పది టీములు ఏర్పాటు చేసి సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం మరియు అమ్మకం పై గవర్నమెంట్ వారి ఉత్తర్వులు ప్రకారం ప్లాస్టిక్ అంతం చేయడానికి ప్రతిరోజూ వారికి కేటాయించిన ఏరియాలలో తిరుగుతూ ప్లాస్టిక్ వాడకం, అమ్మకం మరియు హోల్సేల్ షాపులు వారు పైన తనిఖీ చేసి, వారి దగ్గర ఉన్న సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను సీజ్ చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా విజయవాడ నగరపాలక సంస్థ ఉండాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించగా, ఆ ఆదేశాలను విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కచ్చితంగా నిషేధించాలని సిబ్బందికి విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన మరియు జోనల్ కార్యాలయాల్లో అవగాహన కల్పించారు. గవర్నమెంట్ ఉత్తర్వులు ప్రకారము బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడాలని, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడటం వల్ల అనేక రకమైన అనారోగ్య సమస్యలు కలుగుతుందని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లలో వేడివేడి పదార్థాలు లైన కాఫీ, టీ మరియు కర్రీ పాయింట్లు అన్ని చోట్ల ఇవి వినియోగిస్తున్నారు. వీటివలన మైక్రో ప్లాస్టిక్ మన శరీరంలోకి వెళ్లి అనేక రకములైన వ్యాధులకు గురి అవుతున్నారని, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ భూమిలో కరిగిపోవటానికి చాలా సంవత్సరాలు పడుతుందని, భూ జల కాలుష్యం జరుగుతుందని, పశుపక్షాదులు వాటిని తినటం వలన మరియు నదులలో కలపటం వలన జలచరాలకు కూడా ఇబ్బంది కలుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని వ్యాపారస్తులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం లేదా అమ్మకం పై మొదటిసారి హోల్సేల్ షాప్ వారి దగ్గర చట్ట ప్రకారము అపరాధ రుసుము విధించి, రెండోసారి దానికి రెట్టింపు విధించి, మూడోసారి వారి షాపు లైసెన్సును రద్దు చేస్తారని తెలిపారు.

## పింఛన్ సొమ్ముతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

***నియోజకవర్గంలో 989 నూతన పింఛన్లు మంజూరు***

***శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్***



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం నియోజకవర్గంలో 989 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు కాగా, వారికి ఈ నెలలో రూ.39,56,000లు సొమ్మును తాజాగా అందజేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. వివిధ కారణాల వల్ల భర్తలు మరణించిన వితంతువులకు నూతన పింఛన్లు మంజూరయ్యాయి.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం శక్తి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన నూతన పింఛన్ సొమ్మును శాసనసభ్యులు కృష్ణప్రసాద్ శుక్రవారం లబ్దిదారులైన మహిళలకు అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో 80 మందికి రూ.3.20 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలో 85 మందికి రూ.3.40 లక్షలు నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు వివరించారు.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,260 మందికి రూ.2.30 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.మైలవరం నియోజకవర్గ పరిధిలో 47,579 మందికి రూ.20.45 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.జీవిత భాగస్వామి విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 1,09,155 మంది వితంతువులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి.సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పింఛను తీసుకుంటూ చనిపోయిన వారి భార్యలకు మరుసటి నెల నుంచి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ సొమ్ముతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేదల సంక్షేమంతో పాటు ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి దిశగా పీఎం మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు

## సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నేత గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం** :ఆగస్టు1 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మండలం కానూరు గ్రామ పంచాయితీ పరిధిలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి సత్యనారాయణ ఆధ్వర్యం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఇంటి ఇంటికి పెన్షన్ పంపిణి కార్యక్రమం కానూరు గ్రామంలో ఉదయం 6.30 గంటల నుంచి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా కానూరు గ్రామంనకు 439 పెన్షన్లకు గాను 20.13 లక్షలు కానూరు గ్రామంలో పంపిణీ చేశారు. తెల్లవారుజామునే పెన్షన్సు ఇవ్వడంతో కానూరు కూటమి ప్రభుత్వం లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు ,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , చెక్క ఏడుకొండలు , బొమ్మిడి పెద ఏడుకొండలు ,పీత రాము ,బొలిశెట్టి నాని , వంక కాశీ, జొన్నల నాగమల్లేశ్వరి రావు , సిద్దిరెడ్డి పాండురంగారావు , జొన్నల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఇసుక, మద్యం కుంభకోణం

***పరామర్శల పేరుతో దొమ్మీలకు పాల్పడుతున్న జగన్మోహన్ రెడ్డి***

***ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు***



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి దొమ్మీలకు పాల్పడుతున్నాడని, మద్యం, ఇసుక కుంభకోణాల్లో వేలాది కోట్ల రూపాయలు దోచేశారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేశారు.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అల్లర్లు, అలజడ్లు సృష్టించి రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చేందుకు అన్ని విధాలుగా కుట్రలు పన్నుతున్నాడని ఆరోపించారు.వేల మందిని తీసుకువచ్చి, వారితో అల్లర్లు సృష్టించి పోలీసులపై దౌర్జన్యాలు చేసి జగన్మోహన్ రెడ్డి సాధిస్తున్నది ఏముంది..? అని ప్రశ్నించారు.ఏ కారణం వల్ల చనిపోయినప్పటికీ రాజశేఖర్ రెడ్డి మరణం కారణంగానే చనిపోయారని జగన్మోహన్ రెడ్డి అప్పట్లో ఎంతోమందిని పరామర్శించారన్నారు.ఇప్పుడు జగన్మోహన్ రెడ్డిని ఒకటే డిమాండ్ చేస్తున్నా అని.. జగన్మోహన్ రెడ్డి హయంలో కల్తీమద్యం కారణంగా చనిపోయిన వారందరినీ కూడా పరామర్శించాలన్నారు.జగన్మోహన్ రెడ్డి ధనదాహం కారణంగా కల్తీ మద్యం సేవించడం వల్ల దాదాపు లక్ష మందికి పైచిలుకు ఏపీలో చనిపోయారని పేర్కొన్నారు.మద్యం



కుంభకోణంలో దోపిడీ కేవలం రూ.3,500 కోట్ల రూపాయలే కాదు ఇంకా ఎక్కువ ఉంటుందన్నారు.ఇసుక కుంభకోణంలో కూడా ఇంకా ఎక్కువ భయంకరమైన నిజాలు దాగివున్నాయన్నారు. ఇసుక కుంభకోణంపై కూడా విచారణ జరిగే సందర్భంగా తను సిట్ అధికారులకు తగు సాక్ష్యాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దీని గురించి కూడా తనకు వాస్తవాలు తెలుసన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి.

**జగ్గయ్యపేట ఆగష్టు 1 (వార్తప్రభ )** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ రోజు శనివారం ఉదయం 9 గంటలకు జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళావేదిక నందు విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. అనంతరం రోగులకు ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుంది.

**ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి.** విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని నియోజకవర్గం జనసేన నాయకులు తెలియజేసారు.

## జెన్కో - విటిపియస్ బోర్డు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్టిటిపిఎస్ బోర్డు హాస్పిటల్ ను ప్రైవేట్ ఏజెన్సీ లకు అప్పజెప్పే విధానం ఉపసంహరించుకోవాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు ఉద్యోగులు, కార్మికులకు హాస్పిటల్ లో మెరుగైన సౌకర్యాలు, వైద్యం అందించాల్సిన ప్రభుత్వం వీటిపిఎస్ యాజమాన్యం కాసులకు , ప్రైవేటు హాస్పిటల్స్ లకు వైద్య సేవలను దారాదత్తం చేయటం తప్ప ఉద్యోగులకు కార్మికులకు వరగపెట్టేదేం లేదన్నారు. ప్రైవేటు ఏజెన్సీలకి జెన్కో వీటిపిఎస్ హాస్పిటల్ ని ఇవ్వడం వల్ల హాస్పటల్ ఉనికే కోల్పోయే పరిస్థితి దాపురిందన్నారు. కార్మికులకు సరైన వైద్యం అందకపోగా తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. నెలకు 12 లక్షల రూపాయలు ప్రైవేటు హాస్పటల్ కు ఇవ్వటం అంటే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.. ఆ నిధులు జెన్కో హాస్పటల్లో మెరుగైన వైద్య సేవలు సౌకర్యాలు కల్పించడం పైన దృష్టి పెట్టి హాస్పిటల్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో సిఐటియు నాయకులు విటిపిఎస్ రిటైర్ ఉద్యోగులు ఎ కామేశ్వరరావు , కే నారాయణ, ఎన్ బాబ్జి , ఎస్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా జరిగిన ఇన్వెస్టిచర్ సెర్మనీ

**2025-26 విద్యా సంవత్సరానికి నూతన విద్యార్థి నాయకుల నియామకం**







**కూకట్ పల్లి,ఆగస్టు1(వార్తాప్రభ)**గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్ శుక్రవారం తమ వార్షిక ఇన్వెస్టిచర్ సెర్మనీ విజయవంతంగా ముగిసిందని గర్వంగా ప్రకటించారు. వివేకానంద నగర్ ప్రాథమిక క్యాంపస్లో 2025 ఆగస్టు 1న గౌరవప్రదంగా కార్యక్రమం జరిగింది. ఈ వేడుక విద్యార్థి మండలి మరియు వివిధ హౌస్ కెప్టెన్ల అధికారిక నియామకాన్ని గుర్తించింది, వారికి ముఖ్యమైన బాధ్యతలు మరియు నాయకత్వ పాత్రలను అప్పగించింది.ఈ శుభ సందర్భానికి ముఖ్య అతిథిగా ప్రముఖ అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ, ప్రత్యేక అతిథిగా ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ గోల్డ్ మెడలిస్ట్ నందిని అగసారా,చైర్మన్ పి. శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ సయ్యద ఖురతుల్ అయెన్, యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, స్వాగత ఉపన్యాసంతో కొనసాగింది. ఈ ప్రసంగంలో సమగ్రత మరియు అంకితభావం నొక్కి చెప్పబడ్డాయి. కొత్తగా నియమించబడిన నాయకులను ఆదర్శప్రాయంగా నడవాలని, సంస్థ విలువలను నిలబెట్టాలని మరియు వారి అన్ని ప్రయత్నాలలో శ్రేష్ఠత కోసం కృషి చేయాలని కోరారు.ఈ వేడుకలో విద్యార్థి నాయకులను అధికారికంగా నియమించడం ఒక ముఖ్యాంశం. హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్, వారి డిప్యూటీలు మరియు హౌస్ కెప్టెన్లకు ముఖ్య అతిథులు మరియు ప్రిన్సిపాల్ బ్యాడ్జ్లు మరియు సాష్లను ప్రదానం చేశారు. ఎన్నికైన ప్రతి సభ్యుడు, అపారమైన గర్వం మరియు బాధ్యతతో, పాఠశాల నినాదాన్ని నిలబెట్టడానికి, తమ విధులను శ్రద్ధగా నిర్వర్తించడానికి మరియు తమ తోటి విద్యార్థులకు నిష్పక్షపాతంగా మరియు నిబద్ధతతో సేవ చేయడానికి ఒక గంభీరమైన ప్రమాణం చేశారు.ఈ ఇన్వెస్టిచర్ సెర్మనీ కేవలం పదవులను ప్రదానం చేయడం మాత్రమే కాదు, మన యువ నాయకులలో 'సేవకు ముందు స్వీయత' అనే స్ఫూర్తిని మరియు కర్తవ్య భావాన్ని పెంపొందించడం" అని చైర్మన్ పి. శ్రీనివాస రావు అన్నారు. వారి సామర్థ్యాలపై మాకు అపారమైన నమ్మకం ఉంది, వారు తమ తోటివారికి మార్గదర్శకత్వం వహించి స్ఫూర్తినిస్తారు. అని ప్రిన్సిపాల్ సయ్యద అన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రదర్శించబడ్డాయి, జూనియర్ విద్యార్థుల మనోహరమైన నృత్య ప్రదర్శన, ఐక్యత మరియు బలాన్ని ప్రదర్శిస్తూ ఆకట్టుకునే పిరమిడ్ షో ప్రేక్షకులను అలరించాయి.కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది, అందరికీ కొత్త ఉద్దేశ్యం మరియు భవిష్యత్తుపై ఆశావాదం కలిగింది. ఈ ఉత్సాహభరితమైన మరియు సమర్థులైన విద్యార్థి నాయకుల మార్గదర్శకత్వంలో 2025-26 సంవత్సరం గణనీయమైన వృద్ధి మరియు విజయాలకు ఒక కాలంగా ఉంటుందని హామీ ఇస్తుంది.

## విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డికి 17 కోట్ల జరిమానా..

**విశాఖ ఆగస్టు1(వార్తాప్రభ** విశాఖ భీచ్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టినందుకు నేహారెడ్డికి 17 కోట్లు జరిమానా విధించిన కోర్టు.రోజుకు 1.2 లక్షల లెక్కన 1455 రోజులకు ఈ జరిమానా కట్టాలి..విశాఖ బీచ్ లో అక్రమ నిర్మాణాల కోసం తవ్విన వాటిని పునరుద్ధరణ చేయకపోతే 34 కోట్ల జరిమానా కట్టాలని ఆదేశించిన కోర్టు..అధికారం వున్నప్పుడు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తే, అధికారం పోతే ఏ గతి పడుతుందో ఈ సంఘటన చూస్తే అర్థం అవుతుంది.

# ముస్లిం, ఈద్గా కమిటీల నుండి యూసూఫ్ ఖాద్రీ తొలగింపు

**- ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మరియు పురాణ-నయా ఈద్గాల కమిటిలు.**

**- నయా ఈద్గా ఇంచార్జిగా సైయద్ ముబషీర్(మబ్బు), సహాయకులుగా సైయద్, ఎం.డి.అక్తర్, మౌలానా- ఎం.డి. పాషామియా, షేక్ అహ్మద్.**



**జవహర్ నగర్, ఆగస్టు 01:(వార్తా ప్రభ)**కాప్రా, జవహర్ నగర్, వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గాకు ఇంచార్జిగా కొనసాగిన మహ్మద్ యూసూఫ్ ఖాద్రీ అనే వ్యక్తిని ముస్లిం, ఈద్గా కమిటీల నుండి తొలగిస్తున్నట్లుగా జవహర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మరియు పురాణ-నయా ఈద్గా కమిటీలు శుక్రవారం రోజు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకమీదట నయా ఈద్గాకు మహ్మద్ యూసూఫ్ ఖాద్రీ అనే వ్యక్తికి ఎలాంటి సంభందం ఉండదని ముస్లిం, ఈద్గా కమిటీల అధ్యక్షులు మహ్మద్ పాషామియా, పురాణ ఈద్గా ఇంచార్జ్ షేక్ అహ్మద్ ప్రకటించారు. గత సంవత్సన్నర కాలంగా మహ్మద్ యూసూఫ్ ఖాద్రీ అనే వ్యక్తి తన వ్యక్తగత స్వార్థ ప్రయోజనాల కొరకు అనుసరించిన విధానాలపై రెండు కమిటీలకు చెందిన ప్రతినిధులు 2025, ఆగష్టు-1 న టి.కాలేషా అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. రెండు సంవత్సరాల కిందట నయా ఈద్గా అభివృద్ధి పేరిట కమిటీలకు తెలుపకుండా ఈద్గాలో మట్టి తవ్వకాల తోపాటు అక్రమాలకు పాల్పడుతున్నారని కొంతమంది ముస్లిం యువకులు ముస్లిం కమిటీ దృష్టికి తెచ్చారని గుర్తుచేశారు. దీనిపై విచారణ చేపట్టే లోపలే కొంతమంది ముస్లిం యువకులు అప్పటి బీఆర్ఎస్ మంత్రిపై ఒత్తిడి తెచ్చి, అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పపడినందుకు స్థానిక జవహర్ నగర్ పోలీసు స్టేషన్ లో యూసూఫ్ పై కేసు నమోదు చేసి, జైలుకు పంపించారని గుర్తుచేశారు. అలాంటి సమయంలో ముస్లిం కమిటీ యూసూఫ్ కు మద్దతుగా నిలబడి, ఆయనపై పెట్టిన కేసును తప్పుడు కేసుగా ప్రకటించి, ఖండించడం జరిగిందని తెలియజేశారు. నిజనిర్ధారణ చేయకుండా యూసూఫ్ ఖాద్రీపై ముస్లిం కమిటి తరపున ఎలాంటి క్రమ శిక్షణ చర్యలకు పాల్పడబోమని ముస్లిం యువకులకు, వీరికి వెన్నంటి ఉన్న పెద్దలకు మీడియా పరంగా ఆనాడే స్పష్టం చేశామని గుర్తుచేశారు. అంతేగాక ఆయన ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో తనను తాను నిజాయితీ పరుడిగా నిరుపించుకునే వరకు ముస్లిం కమిటీలో ఎలాంటి బాద్యతలు ఆయనకు అప్పగించడం జరగదని వెల్లడించడం జరిగిందని తెలియజేశారు. ఎవరైతే తనను జైలుకు పంపించారో వారిపై ఆయన వ్యక్తిగతంగా రెచ్చగొట్టే, కక్ష్య పూరితమైన చర్యలకు పాల్పడ్డారని, అదేవిధంగా ఇప్పటికైనా తన వ్యక్తిగత పనివిధానం మానుకొని, జవహర్ ముస్లిం ప్రజల అభివృద్ధికి పాటుపడాలని సూచించిన ముస్లిం కమిటీ నాయకత్వాన్ని, ప్రశ్నించే సభ్యులపై దౌర్జన్యానికి పాల్పపడ్డారని అన్నారు. కమిటి అవగాహనకు విరుద్ధంగా గ్రూప్ పనివిధానంతో భయాందోళనకు గురిచేశాడని ఆరోపించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రశాంతంగా ప్రార్థనలు జరగడానికి సహకరించాలని కమిటి సూచిస్తే, వాటిని బేఖాతరు చేశాడని, చివరకు పోలీసు స్టేషన్ లో అతనిపై ఫిర్యాదు చేసిన తర్వాత ఎలాంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా ప్రార్థనలు సజావుగా జరిగిన విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మరోసారి స్థానిక పోలీసు అధికారులకు, పోలీసులకు ముస్లిం కమిటీ పెద్దలు ధన్యవాదాలు తెలియజేశారు. బుదవారం రోజు ఒక సామాన్య నిరుపేద కుటుంబంలో చనిపోయిన ఒక మృతుడి అంత్యక్రియల సందర్భంగా బొందను తవ్వే వ్యక్తిని అడ్డుకొని, వారి నుండి బలవంతంగా 1000 రూపాయలు వసూలు చేశాడని, పైగా ప్రజలు, ప్రజా సంఘాలు పోరాడి సాదించిన నయా ఈద్గాను తన సొంత వ్యక్తిగత ఆస్తిగా బావించి, నకిలీ ఈద్గా చందా రషీదులను ముద్రించి, అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న క్రమంలో అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని ముస్లిం కమిటి అధ్యక్షులు మహ్మద్ పాషామియాతో పాటు టి.కాలేషా, షేక్ అహ్మద్, ఖాన్ సాబ్, షేక్ హబీబ్, అఫ్జల్, ఎం.డి.మౌలానా, సోహెల్, షేక్ సలావుద్దీన్ ప్రకటించారు.

**నయా ఈద్గా ఇంచార్జీగా అబ్బు,** ఇకమీదట జవహర్ నగర్, వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గా(ముస్లిం స్మశానవాటిక)కు సైయద్ ముబషీర్(అబ్బు) ఇంచార్జిగా జవహర్ నగర్ ముస్లిం కమిటి నియమించిందని ప్రకటించారు. సహాయకులుగా సైయద్, మహ్మద్ అక్తర్, మౌలానా ఉంటారని వెల్లడించారు. అదేవిధంగా ఇకమీదట యూసూఫ్ ఖాద్రి రెచ్చగొట్టేలా ప్రవర్తించిన, అక్రమంగా ఈద్గాలోకి ప్రవేశించి, అంత్యక్రియలు అడ్డుకొనే ప్రయత్నాలు చేసిన, ఈద్గ పేరుతో ఎలాంటి అక్రమాలకు, వసూళ్ళకు పాల్పపడిన మరియు నూతన ఇంచార్జిగా కొనసాగుతున్న అబ్బును, సహాయకులను బెదిరింపులకు గురిచేసిన చట్టరిత్యా ముస్లిం కమిటీ చేపట్టే చర్యలకు బాద్యుడు కాగలవని ఈ సందర్భంగా యూసూఫ్ ఖాద్రికి గుర్తుచేశారు. ఇప్పటికైన తన అహంకార పూరితమైన దోరణిని వదులుకొని, నయా ఈద్గా ఇంచార్జ్ అబ్బుకు, సహాయకులకు మద్దతుగా నిలబడాలని సూచించారు.

## జవహర్ నగర్ మాజి డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన... మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ రాజు శ్వేతా ముదిరాజ్,



**జవహర్ నగర్, ఆగస్టు 01:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, మరియు రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాజీవ్ గృహకల్ప కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ రాజు ముదిరాజ్, మరియు బబ్లు, గణేష్,అజయ్, హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ కథనానికి స్పందన

**● అంగన్వాడి సూపర్వైజర్ సుధాపై బదిలీ వేటు ● ఆమెపై గతంలో ఇప్పుడు, వచ్చిన ఫిర్యాదుల మేరకు ● పత్రికకు వివరాలు వెల్లడించిన ఐసిడిఎస్,సిడిపిఒ ఎల్లమ్మ**



**దంతాలపల్లి ఆగస్టు 1(వార్తా ప్రభ)** మండలంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గా గత ఏడు సంవత్సరాలుగా పెద్ద ముప్పారం సెక్టర్ కు విధులు నిర్వహిస్తున్న కందల సుధ పై గతంలో అంగన్వాడి సిబ్బందిని ఇబ్బంది పెడుతుందని వచ్చిన ప్రస్తుతం ఇచ్చిన ఫిర్యాదులు పలు పత్రికలో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకుని డి డబ్ల్యు ఓ శిరీష ఆదేశాల మేరకు, నరసింహుల పేట మండలంకు బదిలీ చేస్తున్నట్లు మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ తెలియజేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు గతసిడిపోలున్నప్పుడు కూడా ఇచ్చారని ఇప్పుడు కూడా అంగన్వాడి సిబ్బంది ఇబ్బంది పెడుతుందని పేపర్లో కూడా కథనాలు వచ్చాయని అది తెలిసిన వెంటనే త్వరగా ఎంక్వయిరీ నిర్వహించి ఉన్నతాధికారులకు ఎంక్వైరీ రిపోర్టును అందించినట్లు తెలియజేశారు. రిపోర్టును పరిశీలించిన ఉన్నతాధికారి ఆదేశానుసారం ఆమెను నరసింహుల పేటకు బదిలీ చేస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిగతా సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ .ఓ .సీ అందజేత

**ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి అందజేసిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేశారు. 38 వ డివిజన్, కుమ్మరి పాలెం సెంటర్ కు చెందిన జీ సురేఖ (60) ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది.. తన కాలికి గాయం అవ్వగా శస్త్ర చికిత్స చేయాలని తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 1 లక్ష 80 వేల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితురాలి కుమారుడుకి అందజేశారు.త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, కూటమి నేతలు యేదుపాటి రామయ్య,అవ్వారు బుల్లబ్బాయి, పైలా సురేష్, బొల్లేపల్లి కోటేశ్వరరావు, పచ్చిపులుసు శివప్రసాద్, సాయిరాం, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు, పుప్పాల భవాని, సుహాసిని తదితరులు పాల్గొన్నారు..

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** ఆగస్టు1 :(వార్తా ప్రభ ప్రతినిధి) చూచుపల్లి,మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టి జి డబ్ల్యు ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ టి యు మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము,ఏఎస్సై నాగయ్య,మరియు షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబులు పాల్గొన్నారు.

# దైవ జనసేవకులు


## పత్తి సమ్మయ్య దంపతులకు ఘనంగా సన్మానం



**తొర్రూరు ఆగష్టు 01(వార్తా ప్రభ)**మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల మారుమూల గ్రామ పత్తి పుల్లయ్య - ఎంకమ్మ ప్రథమ పుత్రుడిగా జన్మించినాడు, అంచలంచెలుగా ఎదుగుతూ.. దైవ, సమాజ సేవకై కంకణం కట్టుకున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ గ్రామ అభివృద్ధికై తనవంతుగా సహాయసహకారాలు అందిస్తూ ముందడుగువేస్తున్నారు అదేవిధంగా ఇటీవల కాలంలో తాను తొర్రూరు పట్టణంలోని (పాటిమీద శివాలయం) తన సొంత ఖర్చులతో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వామి శివాలయాన్ని పున:నిర్మాణం చేసి, తానే వేధ పండితులతో హెూమ , యాగాలతో అతిరథ మహాను బావులను, శివభక్తుల, పెద్దల సమక్షంలో ఆలయాన్ని ప్రారంభించడం జరిగింది.కావున తన సేవను గుర్తించిశ్రీ జంగమేశ్వర శివస్వామి కమిటీ వారు ముందుకువచ్చి పత్తి సమ్మయ్య - చిలకమ్మ ఆదర్శ దంపతులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు - టేకు సమ్మయ్యఉపాధ్యక్షులు. అల్లం వెంకన్నప్రధానకార్యదర్శి . పస్తం సాంబ ప్రధాన కార్యాదర్శి. నర్కుటి జంపా కోశాధికారి. నర్కుటి అనిల్ మరియు కమిటీ సభ్యులుభూతం మద్దయ్య , నర్కుటి బద్రి, అల్లం దుర్గా, భూతం భరత్, భూతం లింగయ్య పస్తం ఉప్పలయ్య, టేకు రమేష్ , పస్తం ప్రసాద్, తూర్పటి శివగోపాల్, కడవంచి భాష, అల్లం రాకేష్, గంధం సంతోష్, మరియు కుల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారామౌంట్ ఇండస్ట్రీస్ ను సందర్శించిన కేడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్





**పెనుగంచిప్రోలు, ఆగష్టు 1( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలపరిధిలోని కొనకంచి క్రాస్ రోడ్‌లో గల పారామౌంట్ ఇండస్ట్రీస్‌ను తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రాఘురామ్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పారామౌంట్ కంపెనీలో చోటుచేసుకున్న కొన్ని దురదృష్టకర సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, ఇటువంటి అనుచిత ప్రవర్తనను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని తెలిపారు. ప్రభుత్వంలో అవినీతి అధికారులకు స్థానం లేదని తేల్చి చెప్పారు.ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని చెప్పారు. గత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం పూర్తిగా నాశనం అయ్యిందని, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వెనకడుగు వేసినట్లు చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో, మళ్లీ పారిశ్రామిక రంగం ఉత్తేజాన్ని పొందుతోందని, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందని నెట్టెం రఘురాం వివరించారు.ఈ సందర్భంగా ఆయన పారామౌంట్ సంస్థ అధినేత వెనిగళ్ల సురేష్ బాబు సేవలను ప్రశంసించారు. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి, ఎంతో కష్టపడి పరిశ్రమను స్థాపించి, స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ ద్వారా 400కు పైగా స్థానిక కుటుంబాలు మరియు ఇతర జిల్లాల నుండి వచ్చిన 300 కుటుంబాలు మొత్తంగా 700కు పైగా కుటుంబాలు జీవనాధారాన్ని పొందుతున్నాయన్నారు.కంపెనీ విస్తరణ పనులను పరిశీలించిన అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి మద్దతును ప్రకటించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చేసి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. అలాగే కంపెనీ సిబ్బంది, ఉద్యోగులు తమ తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.వెనిగళ్ల సురేష్ బాబు వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోయినా, ఫోన్ ద్వారా నెట్టెం రఘురాం తో మాట్లాడారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలపై ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ, మద్దతు ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు

## పట్టణంలో పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 1 (వార్తప్రభ)** పురపాలక సంఘ పరిధిలోని క్రొత్తగా మంజూరుకాబడిన 66 సామాజిక భద్రతా పెన్షన్లను శాసనసభ్యులు, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో లబ్దిదారులకు అందచేయుట జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 66 నూతన పెన్షన్ల నిమిత్తం రూ.2,64,000/-లు మంజూరు కాబడినవి, పట్టణం నందు ఇప్పటికి మొత్తం 4,841 పెన్షన్లు మంజూరు అయ్యి ప్రతి నెల మొదటి తారీఖున రూ. 2 కోట్ల 12 లక్షల వరకు అందచేయుట జరుగుచున్నది. ఇది మంచి ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిచే పథకం తప్పకుండా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ డి.టి.వి. కృష్ణరావు, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిది

**51 మంది లబ్ధిదారులకు 30 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 1 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 51 మంది లబ్ధిదారులకు (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.30,67,000/- ముప్పై లక్షల అరవై ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని,ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి ఛైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసి ఛైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి ఛైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్ రావు,పోతుల రాజేందర్,ఇబ్రహీం,ఎల్లం నాయుడు,శ్రీధర్ రెడ్డి,రాంచందర్,భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర రావు,వెంకట్ నాయక్,పూర్ణ,వెంకటేష్,శ్రీకాంత్ యాసిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**జగ్గయ్యపేట ఆగష్టు 1 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినం సందర్భంగా మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ జనసేన పార్టీ నాయకులు బండి నరేష్ జగ్గయ్యపేట పట్టణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమల భాను పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం పుణ్యకార్యంతో సమానమని అన్నారు. మన ప్రియతమ నాయకులు సామినేని ఉదయభాను జన్మదిన సందర్భంగా బండి నరేష్ ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు బండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కీసర నూతనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, **కీసర, నాగారం, ఆగష్టు 01:(వార్తా ప్రభ)**

# పాండూరు గ్రామ రెవిన్యూలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

## హెచ్చరిక బోర్డ్ లను సైతం లెక్కచెయ్యని భూకబ్జాదారులు

● నిద్రావస్థలో రెవిన్యూ అధికారులు ● భూకబ్జాదారులపై చర్యలు చేపట్టడంలో మీనమేషాలు

● రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న గ్రామస్తులు

**వరదయ్య పాలెం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వ భూములులో ప్రవేశిస్తే కఠిన చర్యలు చేపడతామంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన రెవిన్యూ అధికారులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన భూములు యధేచ్ఛగా అన్యాక్రాంతం అవుతున్నా చర్యలు చేపట్టకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్న ఘటన తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం పాండూరు రెవిన్యూలో నెలకొనిఉంది. గ్రామస్తుల సమాఛారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాండూరు రెవిన్యూ లోని సర్వే నెం.915లో 4.26 ఎకరాల కు హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఈ భూముల్లో 1.70 ఎకరాలకు సంబంధించి నకలీ పట్టాలను కూడా అధికారులు రద్దు చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం ఈ భూముల్లో అక్రమంగా ప్రవేశిస్తున్న కబ్జాదారులు, రెవిన్యూ అధికారులకు తాయితాలు సమర్పించుకుని నకిలీ పట్టాలను పొందాలని ప్రయత్నిస్తున్నట్టు సమాఛారం. ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ప్రజా సామాజిక సేవలను అందించే సచివాలయం కు దారిలేకపోకుండా కబ్జాదారులు వ్యవహరించిన సంఘటనలు సమస్యగా మారినా, అప్పటి తహసిల్దారు చట్టబద్ధంగా వ్యవహరించి, విచారించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను లెక్కచేయకుండా గ్రామానికి చెందిన పలువురు ఆ భూములలో ప్రవేశించి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఇలా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా, దాంతో గ్రామంలో గతంలోని సమస్యలు పునరావృతమయ్య విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నా మండల రెవిన్యూలో ఏమాత్రం చలనం లేకపోగా, మండల రెవిన్యూ వ్యవస్థ పూర్తిగా నిద్రావస్థలోకి జారుకున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ భూములను అక్రమంగా అన్యాక్రాంతం అవుతున్నా, చర్యలు చేపట్టడంలో రెవిన్యూ అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**కలెక్టర్ ను ఆశ్రయిస్తాం -మండల రెవిన్యూ అధికారుల తీరుపై**



**ఫిర్యాదుకు సిద్ధం..**

వరదయ్యపాళెం మండలంలో ప్రభుత్వ భూములను మండల రెవిన్యూ అధికారుల ప్రోద్భలంతోనే అన్యాక్రాంతం అవుతున్నట్లు పాండూరు గ్రామవాసులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేసి ఆరునెలలు అయినా గడవక ముందే , మళ్ళీ అదే భూముల్లో ధైర్యంగా కబ్జాలకు పాల్పడుతున్నారంటే , అధికారుల అండదండలు ఎంత వరకు ఉన్నాయో ఆలోచించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించి, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, మండల రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

# చెత్త రహిత గుడివాడ లక్ష్యం : కమిషనర్ సింహాద్రి మనోహర్

● మార్పు దిశగా.. వినూత్న యత్నం.. ● ప్రజలు చెత్త పోస్తున్న ప్రాంతాల్లో మొక్కల పెంపకానికి కార్యాచరణ..

**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పట్టణంలో పురపాలక సంఘం చెత్త నిర్మూలనకు ఓ వినూత్న కార్యక్రమం చేపట్టింది. ప్రజల ఆలోచనల్లో మార్పు తేవడానికి కార్యాచరణ చేపట్టారు. ముఖ్యంగా గుడివాడ పట్టణం లోని 51 ప్రాంతాల్లో చెత్త వేస్తున్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దుర్భరంగా తయారవడంతోపాటు తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడి ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో గుడివాడ పురపాలక సంఘం కమిషనర్ సింహాద్రి మనోహర్ ఓ నూతన ఆలోచన చేశారు. పురపాలక సంఘ స్థలాలు ఖాళీగా ఉండడంతో.. ప్రజలు తమ ఇళ్లల్లోని చెత్తను చెత్తబండ్లకు ఇవ్వకుండా వాటిల్లో పారబోయడం అలవాటుగా మార్చుకున్నారని తెలుసుకున్నారు. ఆ స్థలాలను ప్రజాపయోగంగా మార్చితే ప్రజల ఆలోచనలో మార్పు వస్తుందని భావించారు. ప్రయోగాత్మకంగా అమలు చేసి.. తొలుత పట్టణంలోని రాజేంద్రనగర్ 2వ వార్డులో ప్రజలు చెత్త పోస్తున్న ప్రాంతాన్ని పురపాలక సంఘం పూర్తిగా శుభ్రం చేసి.. ఆ స్థలం చుట్టూ ప్లాస్టిక్ మెష్ ఏర్పాటు చేసింది. దానిలో మొక్కలు పెంచారు. అందులోనూ ప్రజలు పవిత్రంగా భావించే తులసి, పూల



మొక్కలు పెంచారు. ఫలితంగా ప్రజల ఆలోచన మారింది.

**చెత్త రహిత గుడివాడ లక్ష్యం : కమిషనర్ సింహాద్రి మనోహర్**

రాజేంద్రన గర్ లో వచ్చిన ఫలితాల నేపథ్యంలో పట్టణంలో గుర్తించిన 51 ప్రాంతాల్లో చెత్త తొలగింపు, . మొక్కల పెంపకం పనులు ప్రారంభించాం. చెత్త లేని గుడివాడ లక్ష్యంగా పనిచే స్తున్నాం. ప్రజల సహకారం ఉంటే చాలా మార్పులు తీసుకొస్తాం.

## రేమల్లే గ్రామం లో కొత్తగా మంజూరు అయిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతోబాపులపాడు మండలం రేమల్లే గ్రామం లో కొత్తగా మంజూరు అయిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్, యూనిట్ ఇంచార్జి గుడివాడ విజయనంద్ ,క్లస్టర్ ఇన్చార్జి కలపాల కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కలపాల రాధాకృష్ణ, వడ్లమూడి కృష్ణారావు, తిరువీధి మరియదాసు, బాణావతుల ఆదియ, యనమదల సుధాకర్ రావు, శ్రీనివాసరావు,పొలిమెట్ల రంగారావు, దొండపాటి కాసులు,లింగవరపు లోకేష్,బెజవాడ శివ నాగప్రసాద్, రాపర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు భద్రతా ప్రమాణాలు పాటించాలి -డిఎస్పి ధీరజ్ వినీల్




**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రిజర్వ్ బ్యాంక్ సూచనలకు అనుగుణంగా బ్యాంకర్లు విధిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని డిఎస్పి వి.ధీరజ్ వినీత్ స్పష్టం చేశారు. స్థానిక గౌరీ శంకరపురం లోని డిఎస్పీ కార్యాలయంలో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించిన డీఎస్పీ ధీరజ్ వినీల్ పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సీసీ కెమెరాల పని తీరు, సెక్యూరిటీ గార్డుల నియామకం, సురక్షిత నగదు రవాణా, ఆన్లైన్ మోసాల నివారణ, సైబర్ భద్రత వంటి అంశాలను సమీక్షించారు. నూతనంగా నియమించుకునే తాత్కాలిక, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ముందస్తు పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి చేయాలన్నారు. రాత్రి సమయాల్లో ఏటీఎంల వద్ద చక్కని వెలుతురు, సెక్యూరిటీ గార్డును ఉంచాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించినపుడు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం చేరవేసే విధంగా లింకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సమావేశంలో సీ.ఐ.లు కొండపల్లి శ్రీనివాస్, సోమేశ్వరరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో శ్రావణ శుక్రవార శోభ..

-అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన భక్తులు



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పట్టణంలోని ప్రముఖ దేవాలయాల్లో రెండో శ్రావణ శుక్రవార శోభ నెలకొంది. పట్టణంలో నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో విశేష అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. దేవస్థానంలో తెల్లవారుజాము నుండి శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు వేద పండితుల పునీత్ శర్మ తెలియచేశారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ కై 11 న ఇంటర్ కమీషనరేట్ వద్ద మహాధర్నా..


● జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఈ నెల 11న ఇంటర్మీడియట్ బోర్డు కమీషనరేట్ వద్ద కాంట్రాక్టు లెక్చరర్స్ నిర్వహించిన మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఎలక్షన్ కోడ్ కారణంగా చిట్ట చివరి దశలో ఉన్న కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ తక్షణమే పూర్తి చేసి ఉత్తర్వులు అందజేయాలని,రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్టు లెక్చరర్ పదవీవిరమణ వయసు 62 కి పెంచాలని,2024 సంవత్సరానికి సంబంధించిన మే నెల వేతనం వెంటనే విడుదల చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నెల 11 ఇంటర్మీడియట్ బోర్డు దగ్గర మహాధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్ట మొదటిగా సంతోషం వ్యక్తం చేసింది కాంట్రాక్టు లెక్చరర్స్ మాత్రమేనని గుర్తు చేశారు.గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి నమ్మించి ఎలక్షన్ కోడ్ వచ్చే వరకు తాత్సారం చేసి కాంట్రాక్టు లెక్చరర్స్ గొంతు కోసిందని వాపోయారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునః ప్రారంభిస్తారని ఎంతో ఆశించామని కానీ సంవత్సరకాలం మంత్రులు చుట్టూ,అధికారులు చుట్టూ,తిరుగుతూనే ఉన్నామని అయినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో మరో గత్యంతరం లేక ప్రభుత్వం దృష్టికి మా సమస్యల్ని తీసుకెళ్లడం కోసం ఒక్కరోజు మహాధర్నా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బీ జె గాంధీ,రాష్ట్ర ట్రెజరర్ కే.రత్నకుమారి,ఎన్.సాం కిరణ్,శేషగిరి, జాన్,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు గుడ్లవల్లేరులో ఉచిత మెగా వైద్య శిబిరం

-డాక్టర్ సి ఎల్ వెంకట్రావు వెల్లడి



**గుడ్లవల్లేరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరులోని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పలువురు వైద్యులు ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## గోశాల ఆవులకు 100కేజీల బలపాలు వితరణ



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** శుక్రవారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో.. ప్రగతి క్లబ్ పూర్వ అధ్యక్షులైన ఆర్ మురళీధర్ రావు తనయుడు చిరంజీవి సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ ప్రణవ ఆశ్రమంలో గాయత్రి గోశాల ఆవులకు 100కేజీల బలపాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రణాశ్రమం పీఠాధిపతి సైర్యానంద సరస్వతి స్వామీజీ వారు, ప్రగతి అధ్యక్షులు మాదాల సురేష్, సెక్రెటరీ పామర్తి కేశవరావు, గవర్నర్ ఏరియా రిప్రజెంట్ రామదేని వేణుబాబు, జిల్లా నాయకులు ఆర్ మురళీధర్ రావు, కట్టా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై విడిచిపెడితే చర్యలు తప్పవ్..!

-హెచ్చరించిన మున్సిపల్ కమీషనర్..



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ పురపాలక సంఘంలో మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ పట్టణంలోని పశువుల యజమానులతో కమీషనర్ వారి ఛాంబర్ నందు మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పశువుల యజమానులంతా వారి యొక్క పశువులను రోడ్లపై విడిచిపెట్టకుండా వారి ఇళ్ల వద్దనే ఉంచుకోవలసిందిగా తెలియజేశారు. రోడ్లపై విడిచిపెట్టడం వలన కలిగే ప్రమాదాలను గురించి మరియు నష్టాలను గురించి అసిస్టెంట్ కమీషనర్ పి శ్రీనివాస రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లతో కలిసి వివరించి అవగాహన కల్పించారు. రోడ్లపై పశువులను విడిచిపెట్టిన యెడల ఇకనుండి కచ్చితంగా ఆ పశువులను బందుల దొడ్డిలోకి తరలించి ఆపై గోశాలలకు కూడా తరలించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని & బందుల దొడ్డిలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున పశువులను ఒకసారి బందుల దొడ్డిలోకి తరలించిన తరువాత విడిపించుకొనుటకు పదివేలు జరిమానా కట్టి అఫిడవిట్ దాఖలు చేసిన ఎడల మాత్రమే బయటకి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు మరియు ఈ ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు కూడా పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున పట్టణంలోని పశువుల యజమానులంతా సహకరించవలసిందిగా కమీషనర్ కోరారు.

## తల్లిపాలే రక్షణ.. పోషణ !

● గుడివాడ -మోటూరు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు..



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మోటూరు గ్రామంలో తల్లిపాల, ప్రాముఖ్యత మీద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఎన్.యమ్ జె. కోటేశ్వరమ్మ మాట్లాడుతూ తల్లిపాల గురించి తల్లులకు మరియు అమ్మమలకి తల్లిపాల లోని పోషకాలు శిశువుకు సంపూర్ణ పోషణను అందిస్తాయి మరియు వ్యాధులు నుండి రక్షిస్తాయి. మొదటి 6 నెలలు కేవలం తల్లిపాలె ఇవ్వాలనీ తల్లిపాలలో యాంటిబాడీలు ఉంటాయన్నారు. ఇవి శిశువుకు వ్యాధి నిరోధకశక్తిని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మృణాళిని, రంగమ్మ, సువర్చల, రాజామణి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ నుండి కంకిపాడు వరకు 27 కి.మీ. మేర గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం

● రు॥ 600 కోట్ల నిధులు మంజూరు.. హర్షం వ్యక్తం చేస్తున్న గుడివాడ జనసేన పార్టీ శ్రేణులు..




**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ జనసేన పార్టీ కార్యాలయం ఉదయం జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ముందుగా గుడివాడ అభివృద్ధికి కృషిచేస్తున్న మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి మరియు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కి గుడివాడ జనసేన పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేసారు. గుడివాడ నుండి కంకిపాడు వరకు 27 కి.మీ .మేర గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం, గుడివాడ నుండి విజయవాడకు తగ్గనున్న దూరం మరియు ప్రయాణ సమయం, పి ఎం గతిశక్తి పథకం కింద నిధులు మంజూరు, గుడివాడ పట్టణం నుండి ఎన్ హెచ్ 216-హెచ్ కు అనుసంధానంగా రోడ్డు నిర్మాణం, గుడివాడ పట్టణంలో ఫ్లై ఓవర్ నిర్మాణం, గుడివాడ గవర్నమెంట్ హాస్పిటల్ డెవలప్మెంట్, గుడివాడలో మొబైల్ క్యాన్సర్ సెంటర్ వాన్ ఏర్పాటు చేయడం, గుడివాడ పట్టణంలో ఫ్లై ఓవర్ కు అనుసంధానంగా రోడ్డు నిర్మాణం, ముఖ్యంగా గుడివాడ ప్రజల చిరకాల కోరిక గుడివాడ -కంకిపాడు రోడ్ గ్రీన్ ఫిల్డ్ రోడ్ నిర్మాణం నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములకు గుడివాడ జనసేన పార్టీ తరపున ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, వై. శ్రీనివాస రావు, పడాల పూర్ణ, గుండు వెంకట్రావు, ఇమ్మిడిశెట్టి భాను, జనపాల కిరణ్, షరీఫ్ మరియు వీరమహిళలు కళ్యాణి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ గుడివాడ 2వ జత నేత్రాల సేకరణ



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** వాసవి జాగృతి క్లబ్ గుడివాడ సభ్యులైన కారుమూరి సాయి దిలీప్ కుమార్ సతీమణి సుజాత శుక్రవారం ఉదయం 6:30 గంటలకు గుండె పోటుతో మృతి చెందినారు. నేత్రదాన ప్రోత్సాహకులు మరియు డిస్టిక్ కో-ఆర్డినేటర్ గాదె మోహన్ బాబు వారి కుటుంబసభ్యులు అయిన భర్త దిలీప్ కుమార్ కుటుంబ సభ్యులు మామ నరసింహమూర్తి అత్త రత్నకుమారి అన్న వెంకటరత్నం సుబ్రహ్మణ్యం సూర్యనారాయణల అనుమతితో కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ యల్. వి. ప్రసాద్ ఐ సర్టిఫికెట్ అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పెద్దలు పెదమల్లు గోపాలకృష్ణమూర్తి, బచ్చు ఉమామహేశ్వరావు, కొల్లిపర నరసింహారావు తదితరులు పాల్గొనగా.. వాసవి జాగృతి అంతర్జాతీయ అధ్యక్షులు డా॥ తిరివీధి వేణుగోపాల్ చరవాణి ద్వారా సంతాపం తెలియజేశారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాల, గుడివాడలో ఘనంగా ఇంటర్నేషనల్ డేటా సైన్స్ డే..



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ డేటా సైన్స్ డే ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా యూలెర్న్ కంపెనీ హెచ్ఆర్ శ్యాంకుమార్ విచ్చేసినారు. ఈ కార్యక్రమం ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వయించడం చాలా గర్వకారణంగా వుంది అని కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు తెలియ చేసినారు. ఈ కార్యక్రమం లో కోడ్ డీబగ్గింగ్, లోగో డిజైన్, మినీ ప్రాజెక్ట్స్, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి వాటిలో అద్భుత ప్రతిభ కనపరచిన విజేతలకు బహుమతులు అందజేయటం జరిగినది. కళాశాలల చైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి,కళాశాలల డైరెక్టర్ సుగుణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ బిఈవిఎల్ నాయుడు అభినందనలు తెలియ చేసినారు. ఈ కార్యక్రమం లో ఏఐ మరియు డేటా సైన్స్ విభాగ అధిపతి సతీష్ చంద్ర, కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి కుమార్ మరియు కంప్యూటర్ అధ్యాపకులు శ్రీనివాస్ మరియు రవి పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం వందన సమర్పణ చేశారు.

## రోటరీ క్లబ్ గుడివాడ వారిచే విద్యార్థులకు ఉచిత బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు




**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో యస్‌జిఆర్‌కె పాఠశాల నందు 9వ, 10వ తరగతి పిల్లలకు గవర్నమెంట్ హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ వారిచే బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసి వాళ్లకు బ్లడ్ గ్రూప్ గుర్తింపు కార్డ్స్ జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 69 మంది పిల్లలు దీనిని సద్వినియోగం చేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది డా॥ విజయశ్రీ, మల్లేశ్వరి, పాఠశాల సిబ్బంది, మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రెసిడెంట్ వై. నాగేశ్వరావు, సెక్రటరీ గుళ్ళపల్లి కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణ మూర్తి, బలుసు శంకర రావు, ఏ.జె. ప్రసాద్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో 93 స్పౌజ్ పెన్షన్లు పంపిణీ



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పెడన మండలంలో శుక్రవారం 93 స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేశామని ఇన్చార్జి ఎంపీడీవో కటకం శివప్రసాద్ తెలిపారు ఇప్పటివరకు మండలంలో 91 శాతం పెన్షన్ల పంపిణీ జరిగి ందని అన్నారు. ఉదయం నుంచి కొత్త పాత పెన్షన్ల పంపిణీ చురుకుగా సాగిందన్నారు. పలు గ్రామాల్లో పర్యటించి పెన్షన్లు అందజేయడంతో పాటు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మండలంలో మొత్తం 5607 పెన్షన్ల ద్వారా 2 కోట్ల 39 లక్షల 14 వేల రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు కటకం శివప్రసాద్ స్పష్టం చేశారు.

# అందరి మనవి ఆలకిస్తూ...
# ఆప్యాయంగా ప్రజలను కార్యకర్తల ను పలకరిస్తూ...
# అధికారులకు వెంటనే తగు ఆదేశాలిస్తూ...

**● ఆగిరపల్లి మండలంలో రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ● మంత్రి పార్థసారథికి అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం పలికిన ప్రజలు**




**నూజివీడు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం ఆగిరపల్లి మండలం తోటపల్లి గ్రామం విచ్చేసిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి, వారు చెప్పే సమస్యలను సావధానంగా ఆలకించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి



వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని కొంతమంది వృద్ధులు తాము పేదరికంలో ఉన్నామని, తనకు సొంత ఇల్లు లేదని, తనకు ఇల్లు మంజూరు చేయాలనీ కోరగా, పరిశీలించి ఇంటి స్థలం మంజూరు చేయాలనీ రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమకు గతంలో టిడిపి ప్రభుత్వం సమయంలో పేదలకు స్థలాలు మంజూరు చేశారని , వాటిల్లో కొంతమంది ఇళ్ళు నిర్మించుకున్నారని, కొంతమంది ఇల్లు ప్రారంభదశలో ఉండగా, తదనంతరం వచ్చిన వై.ఎస్.ఆర్.సిపి నాయకులు సదరు ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని, ప్రారంభ దశలో ఉన్నవాటిని కూడా నిర్మాణ పనులు పూర్తి చేయనివ్వలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సమస్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉందని, తాను ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, సదరు బిల్లులు చెల్లింపులకు, ప్రారంభ దశలో ఉన్న ఇళ్లకు కొత్త ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో సొంత ఇల్లు లేని పేదల వివరాలు తనకు సమర్పించాలన్నారు. ఈ , మార్చి నుండి కేంద్ర ప్రభుత్వం పేదల ఇళ్ల యూనిట్ కాస్ట్ ను 4 లక్షల రూపాయలకు పెంచిదన్నారు, హర్హులైన అందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. కొంత మంది ఇంటి పట్టాలు సమస్య గురుంచి తెలియజేయగా త్వరలో మీ సమస్య తీరుస్తానని మాట ఇచ్చిన మంత్రి, కొంతమంది విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చాయని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించిన మంత్రి,కొంత మంది తల్లికి వందనం రాలేదు అనగా సంబదిత అధికారాలను సమస్యను తక్షణ మే పరిష్కరించాలని అదేశించిన మంత్రి.కొందరు డ్రైనేజి సమస్య ఎక్కువగా ఉందని ఆనారోగ్యంతో బాధపడుతున్నామని తెలియజేయగా త్వరలో డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరుస్తామని మంత్రి అన్నారు ఈ గ్రామంలోని ప్రజల ఇళ్ల వద్దకు వెళుతున్న మంత్రికి ప్రజలు అఖండ స్వాగతం పలికారు. సమస్య విన్న వెను వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ అధికారులకు అదేశిస్తున్న మంత్రికి ప్రజల అందరూ తమ హర్షాన్ని ,ఆనందాన్ని కృతజ్ఞతను వ్యక్తం చేస్తున్నారు, మంత్రి వెంట , పంచాయతీ అధికారులు,శ్రీనివాసు, తెలుగుదేశం కూటమి నాయకులు ప్రభృతులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో యాదవుల అభివృద్ధే ధ్యేయంగా
# అఖిల భారత యాదవ మహా సంఘం

**- జాతీయ అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య**



**కాకినాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహా సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్వసభ్య సమావేశం మన్నే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక జగన్నాధపురం, యాదవ కమ్యూనిటీ హాల్ నందు పెద్ద ఎత్తున ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులు ఆర్థికంగాను, సామాజికంగానూ, విద్యాపరంగాను, రాజకీయంగాను ఎంతో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ సంఘీయుల అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు రాష్ట్రం మొత్తం నిరంతరాయంగా పర్యటించి జాతి చైతన్యం కోసం "అఖిల భారత యాదవ మహా సంఘం" పనిచేస్తుందని అన్నారు. ఐక్యమత్యంతోనే యాదవుల పూర్వ రాజరిక వైభవం సాధ్యమన్నారు. అతిథులుగా అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్,రాజకీయ వ్యవహారాల చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాటి వెంకట ముని యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కుప్పం రవిశంకర్ యాదవ్, ప్రచార కార్యదర్శి చాట మునిరాజా యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి వీర్ల సత్యనారాయణ యాదవ్ (నాని) లు హాజరయ్యారు.

**అఖిల భారత యాదవ మహా సంఘం నూతన కమిటీలు..** ఈ సందర్భంగా సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. భారత యాదవ యాదవ మహా సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా గౌరవాధ్యక్షులుగా యనమల రాజేష్, కోనసీమ జిల్లా గౌరవాధ్యక్షులుగా మన్నే కాశీవిశ్వేశ్వరరావు లను ఎన్నుకోవడం జరిగింది.అదే విధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా మన్నే నాగేశ్వరరావు యాదవ్, ప్రధాన కార్యదర్శి గా గింజాల రామకృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులుగా టి సత్యనారాయణ యాదవ్, యలమంచి గంగారాం యాదవ్ , కొర్నాల శ్రీనివాస్ యాదవ్ లు ఎన్నికైనారు.సహాయ కార్యదర్శులు మల్లిపూడి శివాజీ యాదవ్, ఇసరపు రామకృష్ణ యాదవ్, పక్కుర్తి గోవింద్ యాదవ్ లు, కోశాధికారి కురం దాసు మాణిక్యం యాదవ్, ప్రచార కార్యదర్శి నంబారు రమణ యాదవ్ లు ఎన్నికైనారు.అదే విధంగా సంఘం లీగల్ అడ్వైజర్ ఏసు యాదవ్, ఉమ్మడి జిల్లా యువజన అధ్యక్షులు గొంపా శివకుమార్ యాదవ్ లు ఎన్నికైనారు.అదే విధంగా కాకినాడ సిటీ కమిటీ ఏర్పాటయింది. అఖిల భారత యాదవ మహా సంఘం కాకినాడ గౌరవ అధ్యక్షులుగా గదుల సాయిబాబా యాదవ్, అధ్యక్షురాలు బందు దేవి యాదవ్ లు ఎన్నికైనారు.ప్రధాన కార్యదర్శి గా బందు బాబు యాదవ్, దండం మేను పద్మశ్రీ యాదవ్ కార్యదర్శి గా శ్రీధం అప్పారావు యాదవ్ లు రాష్ట్ర నాయకత్వం నియమించింది. యాదవ సంఘీయుల అభివృద్ధి చేయంగా తూర్పుగోదావరి జిల్లా మరియు కాకినాడ సిటీ కమిటీలు పనిచేయాలని రాష్ట్ర కమిటీ నాయకులు దశ నిర్దేశం చేశారు.

# వంద కోట్లతో 10 మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రుల ప్రారంభం




**గుంటూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కంటి చికిత్స కేంద్రాలలో ఒకటైన మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ చెన్నైలో 10 కొత్త కంటి ఆస్పత్రులు/విజన్ సెంటర్లను ప్రారంభించడం ద్వారా తన కార్యకలాపాలను విస్తరించింది. రాబోయే రెండేళ్లలో చెన్నైలో కంటి ఆస్పత్రులు/విజన్ సెంటర్ల విస్తరణ కోసం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ విస్తరణతో మాక్సివిజన్ కంటి చికిత్స సేవలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ జీఎస్కె వెలు, డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, మాక్సివిజన్ చెన్నై క్లినికల్ %ఛ% అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి గణేష్, తమిళనాడు రీజినల్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ షిబు వర్కీ ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.100 కోట్ల పెట్టుబడితో, మాక్సివిజన్ చెన్నై అంతటా తమ నెట్‌వర్క్‌ను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మాక్సివిజన్ ఇప్పటికే తిరుచ్చి, మధురై, సేలం, తంజావూరు, కుంభకోణం, పెరంబలూరులలో కంటి ఆసుపత్రులను నిర్వహిస్తోందన్నారు. చెన్నై, తమిళనాడు అంతటా అధునాతన, సమాజ-కేంద్రీకృత కంటి సంరక్షణను అందించాలనే తమ లక్ష్యాన్ని నెరవేర్చడానికి తమిళనాడులోని అన్ని జిల్లాలు/పట్టణాలలోకి విస్తరించాలని కోరుకుంటోందన్నారు. చెన్నైలో తొలిసారిగా ఎస్ ఐ ఎల్ కే ఎలిటా అనే నొప్పిలేని, ఫ్లాప్‌లెస్ లేజర్ విజన్ కరెక్షన్ విధానాన్ని మాక్సివిజన్ ఆవిష్కరించిందన్నారు. ఈ విధానం వల్ల కంటికి ఎలాంటి కోత (బ్లేడ్) లేకుండానే చికిత్స పూర్తవుతుంది. దీని ద్వారా రోగులు త్వరగా కోలుకోవడమే కాకుండా, డ్రై-ఐ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు కూడా చాలా తక్కువ. ఈ అత్యాధునిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు చెప్పారు.

# కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ లు పంపిణీ



**జి.కొండూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో కొత్తగా 18 మందికి మంజూరైన స్పౌజ్ పెన్షన్ లను స్థానిక టీడీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ మండల అరుణ, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు, గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. భర్త చనిపోయి పెన్షన్ రాని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పౌజ్ పెన్షన్ లను విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పెన్షన్ కింద ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 4 వేలు అందజేస్తున్నట్లు కార్యదర్శి బసవలింగేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య),వుయ్యూరు నరసింహారావు,అంకెం ఇందిరా ప్రియదర్శిని, సొసైటీ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ చందా చిన నాగయ్య, పటాపంచల నరసింహారావు,పజ్జూరు సాంబయ్య, కందుల విశ్వ కుమార్, మండాది కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మంజూరైన పెన్షన్లు అందజేసిన కూటమి నాయకులు




**కృత్తివెన్ను,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా... వృద్ధులకు, వికలాంగులకు, వితంతు వులకు అందించి నూతనం గా మంజూరైన పింఛను లను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి గ్రామంలో కూటమి నాయకులు అందించారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను నాలుగు వేలు చేసి కొత్త పింఛనులు కూడా మంజూరు చేయడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో పట్టపు నాగుల మీరా పట్టపు రాధాకృష్ణ కూనసాని చిన్నా,పట్టపు రాంబాబ జొన్నాల. వెంకటేశ్వర రావు,పట్టపు. సరస్వతి రావు,బి నాగ బాబు యర్రంశెట్టి. శ్రీను, కరెంట్. బాబు. సెక్రటరీ మహేశ్వర రావు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల కార్యక్రమానికి బీసీ ఐక్యవేదిక నేత భేరి కి ఆహ్వానం



**హైదరాబాద్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి ఎల్బిజి క్రికెట్ గ్రౌండ్ పక్కన ఓల్డ్ లింగంపల్లి గ్రామం శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆగస్టు మూడో తేదీన శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వాన పత్రికతో మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి మన్నించి భేరి రామచందర్ యాదవ్ ఖచ్చితంగా వస్తానని ఆ అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని, సకల జనులు సంతోషంగా ఉండాలని వారు వారి రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ అమ్మవారి కరుణ కృపా కటాక్షాలు పొందాలని ఈ సందర్భంగా "భేరి" విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అందెల అభిరామ్ యాదవ్, ముల్లపాటి గిరీష్ కుమార్, కొయ్యడ మనిష్ యాదవ్, శ్రీశైలం, రాఘవేంద్ర, అశోక్ కుమార్, సంతోష్, మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.

# అభినందనలు తెలియజేసిన చిట్టి పోతుల



**తిరువూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నియోజకవర్గం ఎస్టి ఏరుకుల కులానికి చెందిన పుట్రేల గ్రామం నుంచి పోలీస్ విభాగంలో అరుదైన ఘనత %-% ఒకే కుటుంబం నుంచి ఐదుగురు కానిస్టేబుల్‌లు ఎంపికైన సందర్భంగా వారికి వైసిపి నాయకులు రాష్ట్ర ఎరుకల సంఘం నాయకులు చిట్టి పోతుల లక్ష్మణ గారు అభినందనలు తెలియజేశారు

# పెనుగంచిప్రోలు గ్రామంలో నూతన పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో తూర్పు బజారు ఎస్సీ కాలనీలో అర్హత పొందిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్లను శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆనందంగా జీవించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతూ మహిళలు, ఒంటరి మహిళలకు , బలహీనవర్గాలకు పెన్షన్లు అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కలిగిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టి, సంకల్పమే ఈరోజు వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ఈ పథకాలు ప్రతి అర్హుడి ఇంటికి చేరేలా కృషి చేస్తా అన్నారు. గ్రామస్థులు పెన్షన్లు స్వీకరించి ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకాలకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా పెన్షన్ పొందిన లబ్ధిదారులు తమకు వచ్చిన ఈ ఆర్థిక సాయం జీవితంలో ఎంతో ఉపయుక్తమని చెప్పారు. ఈ కార్యక్రమంలోమాజీ డిసి చైర్మన్, మాజీ ఎంపిపి వేగినేటి. గోపాల కృష్ణ మూర్తి, మాజీ జెడ్ పిటిసి గజ్జి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి, సుదీర్ బాబు, చుంచు రమేష్,నల్లపునేని, కొండ. షేక్. మహమ్మద్ అజాద్, కొత్తపల్లి, సతీష్ కుమార్, పంచాయతీ ఈ ఓ శ్యామ్ కుమార్,ముళ్లపాటి. ప్రసాద్ మాస్టర్, రాము, పొట్ట పింజరు. రాము, జిల్లేపల్లి. ప్రభాకర్, కంచ పోగు. రవి. పుల్లయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# విప్లవాత్మకంగా ఆటో మ్యుటేషన్ సేవలకు ప్రభుత్వం శ్రీకారం

**● ఆటో మ్యుటేషన్‌తో రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకం ● ఒకేరోజు ఒకేచోట తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ ● ఈజ్ ఆఫ్ డూయింగ్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ సర్వీసులు ● పజలందరూ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఆటో మ్యుటేషన్ ప్రక్రియకు శ్రీకారంచుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని.. ఇదో విప్లవాత్మకమైన మార్పు అని, కొత్త విధానంలో ఒకేరోజు ఒకే చోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి నగరంలోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న ప్రక్రియను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్యలక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ ప్రక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికెట్ జనరేట్ అయినంత వరకు ప్రక్రియను పరిశీలించారు. ఇదంతా అరగంటలోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత మునిసిపల్ రికార్డుల్లో యజమాని పేరు మారాలంటే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడం, అక్కడ ఆ ప్రక్రియ పూర్తికి కూడా కొంత సమయం పట్టడం జరుగుతుండేదని.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ఆటో మ్యుటేషన్ వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుందని.. మునిసిపల్ డేటా బేస్‌లో ఆటోమేటిక్‌గా యజమాని పేరు మారిపోతుందని వివరించారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే మ్యుటేషన్ జరిగిపోతుందన్నారు. డాక్యుమెంటేషన్ వర్క్ తగ్గడమే కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందుతాయన్నారు. రిజిస్ట్రేషన్, మునిసిపల్ డిపార్టుమెంట్ల డేటాబేస్ అనుసంధానంతో సరళీకృత సేవలు లభిస్తాయన్నారు. సేవలపై ప్రజలకు విశ్వాసాన్ని, సంతృప్తి స్థాయిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆటోమ్యుటేషన్ మంచి ఉదాహరణ అని.. ఈ విధానాన్ని అందుబాటులో ఉంచిన గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**పట్టణ డిజిటల్ పాలనలో కీలక మైలురాయి :: కమిషనర్ ధ్యానచంద్ర..** ఆటో మ్యుటేషన్ అనేది పట్టణ డిజిటల్ పాలనలో కీలక మైలురాయి అని.. మ్యుటేషన్ కోసం మునిసిపల్ కార్యాలయానికిగానీ వార్డు సచివాలయానికిగానీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మ్యుటేషన్ పూర్తవుతుందని మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. దీనివల్ల రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మునిసిపల్ డేటా బేస్‌లో పేరు నమోదవుతుందని పేర్కొన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ ఈ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. 64 డివిజన్ల ప్రజలు అవగాహన పెంచుకొని, సద్వినియోగం చేసుకోవాలని ధ్యానచంద్ర కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ.రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు ఎండీ ఆరిఫ్, కె.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామ సరిహద్దులు పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**జి.కొండూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రీ సర్వేలో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామ సరిహద్దులను ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ శుక్రవారం పరిశీలిం చారు.రీ సర్వేలో వెంకటాపురం గ్రామ కూడా ఉండటంతో స్థానిక రెవిన్యూ అధికారులతో కలిసి చెవుటూరు-వెంకటాపురం గ్రామాల మధ్య సరిహద్దులను జేసి పరిశీలించారు.అనంతరం ఇలాక్కియ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పర్యవేక్షించారు భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం అందించే పరిహారం, దానికి సంబందించిన రికార్డులు పరిశీలించారు. జాయింట్ వెంట తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ షీమా,ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్టీఆర్ జిల్లా ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర సింగ్, మండల సర్వేయర్ బసవరావు, గ్రామ వీఆర్వో కృపానందం, గ్రామ సర్వేయర్ కవిత తదితరులు ఉన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# చిరు వ్యాపారులను కాపాడండి ...

**మున్సిపల్ అధికారులకు సూచించిన కార్పొరేటర్..**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు. చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జికే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్సాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి, ప్రజా నాయకులు కూన వెంకటేష్ గౌడ్

**ఎమ్మెల్యే కే.పి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 125 – గాజుల రామారం పరిధిలోని కె.వి.ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన "కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ" కార్యక్రమానికి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహానికి పూలమాలవేసి వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్ ఆని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషిచేసిన నేత కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ మరియు జె ఈ హరీష్ తో మాట్లాడిన ముప్పు శ్రీవాస్ రెడ్డి నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు



**కీసర, నాగారం, ఆగస్టు 01:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి గార్డెన్ మెయిన్ రోడ్ దగ్గర ఉన్నటువంటి మంచినీటి పైపులైను లేకేజి నీ స్థానికులతో కలిసి పరిశీలించిన గురించి నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. ఫోన్ లో మాట్లాడిన వెంటనే జలమండలి ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ మరియు జె ఈ హరీష్ శరవేగంతో వచ్చి పరిశీలించి అతి త్వరగ పైపు లీకేజీని సరిచేస్తామని జలమండలి ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్, జె.ఈ హరీష్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి వెంకటరెడ్డి మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్రెడ్డి, మాజీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, సకినాల ప్రశాంత్ నాయుడు, గున్నాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ 17వ వార్షికోత్సవం

- మధు ప్రవీణ్ కుమార్ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకారం
- సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్
- యువ సభ్యుల ద్వారా చేపట్టనున్న మరిన్ని వినూత్న కార్యక్రమాలు





**కూకట్ పల్లి,ఆగస్టు1(వార్తాప్రభ):** రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ 17వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లోని హొటల్ అమృత క్యాసెల్‌లో గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025–26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతలు చేపట్టింది.మధు ప్రవీణ్ కుమార్ క్లబ్ అధ్యక్షుడిగా, రాహుల్ చౌహాన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ నూతన కమిటీతో పాటు ఏడుగురు కొత్త సభ్యులు క్లబ్‌లో చేరారు.

**సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్** వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, క్లబ్ నూతన అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్, ఆయన బృందం ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాదు, అది సేవా మూర్తుల సమాహారం అన్నారు. కొత్త కమిటీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని నమ్మకం ఉందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...సమాజ మార్పులో ప్రతి సభ్యుడి పాత్ర కీలకం అన్నారు. యువ సభ్యుల ద్వారా మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టాలి అని పిలుపునిచ్చారు.క్లబ్ డైరెక్టర్ శ్యామ్ గత 17 సంవత్సరాలుగా సంఘానికి అందిస్తున్న అంకితభావ సేవలను సభ సభ్యులు ఈ సందర్భంగా ప్రశంసించారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి విభాగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని డైరెక్టర్లు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సభ్యులు టి. ఆనంద్, రాకేష్ అల్లాపూర్, మెహర్, మనీష్, డా. స్రవంతి, విక్రమ్, సుధ, సుభశ్రీ, అనిల్ మాలో, మూర్తి తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుంది.

# కంపు కొడుతున్న చెత్త పంచాయితీ!!

- పారిశుద్ధ్య కార్మికురాలుగా చెత్త సేకరించిన మాజీ కార్పోరేటర్
- ప్రజా ఆరోగ్యాన్ని గాలికొదిలేస్తున్న అధికారులు
- మూడు రోజులుగా డివిజనులో ఎక్కడి చెత్త అక్కడే
- పన్నులు కడుతున్నది సమస్యలు భరించడానికేనా?
- మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 1 (వార్తాప్రభ ప్రతినిధి)** కంపు కొడుతున్న చెత్త పంచాయితీ రోజురోజుకు తీవ్రతరం అవుతున్నది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని దాదాపు అన్ని డివిజన్లలో ఇలాంటి సందర్భాలు కోకొల్లలు అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ గత 25వ డివిజన్ మాజీ మహిళా కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు వినూత్న నిరసన చేపట్టారు. మూడు రోజులుగా డివిజనులో ఎక్కడి చెత్త అక్కడే, ఏ ఇంట్లో ఉన్న చెత్త ఆ ఇంట్లోనే ఉండడంతో దుర్గంధం వెదజల్లుతూ ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో తానే ఒక పారిశుద్ధ కార్మికురాలుగా మారి తన యొక్క టూ వీలర్ వాహనంపై కాళీ చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకొని ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ....... డివిజన్ ప్రజలు రామగుండం నగరపాలక సంస్థకు పన్నులు కడుతున్నది సమస్యలను భరించడానికేనా అని ప్రశ్నించారు. కార్పొరేషన్ అధికారులు ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని ఆరోపణలు చేశారు. కనీస స్పందన లేకుండా ఎన్ని ఫిర్యాదులు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులను కచ్చితంగా జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేయాలి అని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు.

# జూలైలో రికార్డు స్థాయి ఉత్పత్తి!!

- సమిష్టి కృషితోనే నిర్దేశిత లక్ష్యాలు సాధ్యం
- ఉత్పత్తితోపాటు రక్షణకు ప్రథమ ప్రాధాన్యత
- సిఎస్ఆర్ నిధులతో వివిధ అభివృద్ధి పనులు
- కార్మికుల సంక్షేమమై హెల్త్ క్యాంపులు
- ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 1 (వార్తాప్రభ ప్రతినిధి)**జూలైలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేశామని సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జూలై మాసం ఉత్పత్తి ఉత్పాదకత, ఇతరత్రా కంపెనీ సంబంధిత అంశాలను జిఎం లలిత్ కుమార్ క్లుప్తంగా వివరించారు. ఆర్జీవన్ ఏరియా పరిధిలోని అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ గనుల ద్వారా 104% బొగ్గు ఉత్పత్తి సాధించామని సంతోషం వ్యక్తం చేశారు. సమిష్టి కృషితోనే నిర్దేశిత లక్ష్యాలు సాధ్యం అని అన్నారు. బొగ్గు ఉత్పత్తి మరియు రక్షణ, ఉద్యోగుల, కార్మికుల శ్రేయస్సు, సిఎస్ఆర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత, సాంకేతిక పురోగతి, సవాళ్లు అవకాశాలు, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ తదితర అంశాలను సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వర్తిస్తున్నామని తెలిపారు. కార్మికుల సంక్షేమమై ఏరియా ఆసుపత్రిలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఓ టు జిఎం, సింగరేణి అధికార ప్రతినిధి, డిప్యూటీ పర్సనల్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన మంత్రి

**మంత్రి పార్థసారథికి అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం పలికిన ప్రజలు.**



**ఆగిరిపల్లి, ఆగస్టు01 ( వార్తా ప్రభ ):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామం విచ్చేసిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి, వారు చెప్పే సమస్యలను సావధానంగా ఆలకించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని కొంతమంది వృద్ధులు తాము పేదరికంలో ఉన్నానని, తనకు సొంత ఇల్లు లేదని, తనకు ఇల్లు మంజూరు చేయాలనీ కోరగా, పరిశీలించి ఇంటి స్థలం మంజూరు చేయాలనీ రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమకు గతంలో టిడిపి ప్రభుత్వం సమయంలో పేదలకు స్థలాలు మంజూరు చేశారని , వాటిల్లో కొంతమంది ఇళ్ళు నిర్మించుకున్నారని, కొంతమంది ఇల్లు ప్రారంభదశలో ఉండగా, తదనంతరం వచ్చిన వై.ఎస్.ఆర్.సిపి నాయకులు సదరు ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని, ప్రారంభ దశలో ఉన్నవాటిని కూడా నిర్మాణ పనులు పూర్తి చేయనివ్వలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సమస్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉందని, తాను ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, సదరు బిల్లులు చెల్లింపులకు, ప్రారంభ దశలో ఉన్న ఇళ్లకు కొత్త ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో సొంత ఇల్లు లేని పేదల వివరాలు తనకు సమర్పించాలన్నారు. ఈ , మార్చి నుండి కేంద్ర ప్రభుత్వం పేదల ఇళ్ల యూనిట్ కాస్ట్ ను 4 లక్షల రూపాయలకు పెంచిదన్నారు, హర్హులైన అందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. ఈ గ్రామంలోని ప్రజల ఇళ్ల వద్దకు వెళుతున్న మంత్రికి ప్రజలు అఖండ స్వాగతం పలికారు. సమస్య విన్న వెను వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ అధికారులకు అదేశిస్తున్న మంత్రికి ప్రజల అందరూ తమ హర్షాన్ని ,ఆనందాన్ని కృతజ్ఞతను వ్యక్తం చేస్తున్నారు,మంత్రి వెంట , పంచాయతీ అధికారులు, తెలుగుదేశం కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## తెలంగాణ రాష్ట్ర స్టేట్ వాటర్ పోలో జట్టులో అనిరుధ్ ఎంపిక



**హైదరాబాద్ :ఆగస్టు1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు ఎల్. అనిరుధ్ ఎంపికయ్యాడు. అనిరుధ్ కు రాష్ట్ర జట్టులో చోటు లంబించడం పట్ల హైదరాబాద్ స్విమ్మింగ్ సంఘం కార్యదర్శి గిరిధర్ రావు , స్ట్రోక్స్ స్విమ్మింగ్ స్కూల్ యజమాని చెరుకూరి భరత్ , ప్రధాన కోచ్ ,తెలంగాణ స్టేట్ వాటర్ పోలో టీం మేనేజర్ ముక్తార్ అహ్మద్ , అనిరుధ్ ను అభినందించారు. ఈనెల 4వ తేదీ నుంచి 8వరకు బెంగుళూరు కర్ణాటక లో జరగనున్న 51వ జూనియర్స్ నేషనల్స్ అక్వాటిక్ ఛాంపియన్షిప్ 2025 లో వాటర్ పోలో గేమ్ లో ఎల్ . అనిరుధ్ తెలంగాణ కు ప్రాతినిధ్యం వహించునున్నారు.

## తల్లిపాలే అమృతం - సూపర్వైజర్ పీవీ రమణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్:తల్లి పాల వారోత్సవాలను వేపల్లగడ్డ గ్రామంలో శుక్రవారం ఐసీడీస్ కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు సూపర్వైజర్ పీవీ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1నుండి7 వరకు జరుపుకుంటారని అన్నారు తల్లి పాల వారోత్సవాల ర్యాలీని గ్రామంలో నిర్వహించారు బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని అమ్మపాలు అమృతం నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి అని ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి అన్నారు తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయి అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి అన్నారుఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నిర్మల,శారద,కళావతి,పద్మ,మాధవి, సరస్వతి, అనిత, సరోజ, హేమలత, వీరమ్మ, రుక్మిణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీం అవగాహన!!



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 1 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో రామగుండం సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించింది. షీ టీం మెంబర్ స్నేహలత మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిఘా ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మౌనిక, సురేష్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనర్సయ్యను కలిసిన డాక్టర్ దేశబోయిని నర్సింహులు

**సిద్దిపేట ఆగస్టు 1 (వార్తాప్రభ ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్(గా నియామకమైన జే.వెంకట నర్సయ్యను జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు జిల్లా యువజన సంక్షేమ మరియు క్రీడల శాఖ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా యువజన మరియు క్రీడల అభివృద్ధికీ కృషిచేదాం అని తెలియజేశారుఈ కార్యక్రమంలో యువజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సరిహద్దులు పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**జి.కొండూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రీ సర్వేలో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామ సరిహద్దులను ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ శుక్రవారం పరిశీలించారు.రీ సర్వేలో వెంకటాపురం గ్రామ కూడా ఉండటంతో స్థానిక రెవిన్యూ అధికారులతో కలిసి చెవుటూరు-వెంకటాపురం గ్రామాల మధ్య సరిహద్దులను జేసి పరిశీలించారు.అనంతరం ఇలాక్కియ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పర్యవేక్షించారు భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం అందించే పరిహారం, దానికి సంబంధించిన రికార్డులు పరిశీలించారు.జాయింట్ వెంట తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ షేమా,ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్టీఆర్ జిల్లా ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర సింగ్, మండల సర్వేయర్ బసవరావు, గ్రామ వీఆర్వో కృపానందం, గ్రామ సర్వేయర్ కవిత తదితరులు ఉన్నారు.

## ఐఐఐటి విద్యార్థినికి ట్రైసైకిల్ అందించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ





**నూజివీడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నూజివీడు ట్రిపుల్ ఐటీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శ్రీకన్యకు శుక్రవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ట్రై సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నూజివీడు ట్రిపుల్ ఐటీ లో చదువుతున్న శ్రీకాకుళం జిల్లా పలాస కు చెందిన శ్రీ కన్య దివ్యాంగురాలు కావడంతో "నూజివీడు" వార్తా ప్రభ" పాత్రికేయులు జీవన్ కుమార్ ట్రై సైకిల్ ను అందించాలని తమ దృష్టికి తీసుకురావడంతో, యుఎస్ లో స్థిరపడిన కెత్తే రవికిరణ్ సహకారంతో ట్రై సైకిల్ ను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అందించడం జరిగిందన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నూజివీడు పరిసర ప్రాంతాల్లో వినాయక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ జీవన్ కుమార్ ను ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, మానవతాస్ చిన్న సేవ సంస్థ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటి డైరెక్టర్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ ద్వారా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ట్రిపుల్ ఐటీ లో కూడా విద్యను అభ్యసించడానికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రతిభ గల విద్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థల తోడ్పడుతో చక్కగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

## ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు



**కంకిపాడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు, గొడవర్రు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ అన్నామని మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగించాలని ఆ పాలలో ఏ,ఈ విటమిన్స్ ఉంటాయని, ఆరు నెలలు వరకు తల్లిపాలు మాత్రమే బిడ్డకు పట్టించాలని సూచించారు. బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల తల్లులకు డయాబెటిక్ బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి రాకుండా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, మంజు, పంచాయతీ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు మండలంలో వితంతు, స్పౌజ్ పెన్షన్లు పంపిణీ

● బాపులపాడు మండలంలో పండుగ వాతావరణం



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాలతో బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్, పెరికీడు గ్రామంలో కొత్తగా మంజూరు చేసిన స్పౌజ్, వితంతు పెన్షన్లు కూటమి నాయకులు శుక్రవారం ఉదయం అందజేశారు. పండుగ వాతావరణంలో అందించిన ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు,టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ ఆధ్వర్యంలో స్పౌజ్, వితంతు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి మాజీ సభ్యులు వేగిరెడ్డి పాపారావు, మొవ్వ వేణుగోపాల్, గార్లపాటి రాజేశ్వరరావు, తాడిశెట్టి శీను, చిన్నాల లక్ష్మీనారాయణ, తోట మురళీధర్, కర్ర ప్రసాద్, వరిగంజి కిషోర్, ప్రత్తిపాటి ప్రమీలారాణి, కొత్తూరు ఆంజనేయులు, సింగవరపు దుర్గా ప్రసాద్ , బండారు సత్యనారాయణ, ఆరేపల్లి సుబ్బారావు, సచివాలయం కార్యదర్శి మాదు రామకృష్ణ, జనసేన వీరమహిళ బండారు లక్ష్మి ప్రసన్న, కొత్తూరు రేఖ, వేములకొండ నాగరాజు,ఉపసర్పంచ్ మజ్జి దీవేనకుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. వేలేరు గ్రామంలో వేములపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై సి పి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎవరైతే పెన్షన్ దారులు చనిపోయారో వారి భార్యలకు నేటి వరకు పెన్షన్ రాని పరిస్తితి ఏర్పడిందని అన్నారు.

## వీరవల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లు పంపిణి



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి పిల్లా అనిత, గుండపనేని ఉమా వర ప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు నాని, కలపాల రాజబాబు,మాజీ సర్పంచ్ పిల్లా రామారావు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర, ఉప సర్పంచ్ లంక అజయ్, బుగ్గా శివ,అలుగుల దేవా, శివాజి, నళినికాంత్, గోళ్ళ విష్ణు, సిద్దు, లింగంనేని ఉమా, వేగుంట మల్లిఖార్జున రావు,జుజ్జువరపు గంగాధర్, పిల్లా శివ కృష్ణ మరియు పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈడుపుగల్లులో ఘనంగా జెండా మహోత్సవం



**కంకిపాడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మండలంలోని ఇడుపుగల్లు గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దుజస్తంభ జెండా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక శివాలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ముసునూరు బాల మన్మధరావు, శ్రీ లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించి గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు అన్నసంతర్పణ చేసారు. మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకులు దేవినేని రాజా, నిర్వాహకులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## తల్లి పాలు బిడ్డ కు దేవుడు ఇచ్చిన వరం



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ప్రాజెక్టు ఐసిడిఎస్ సి.డి.పి.ఓ, సరళ ఆదేశాల మేరకు గ్రేడ్ వన్ సూపర్వైజర్ కె. ఉషారాణి ఆధ్వర్యంలో శుక్రవారం పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. 2025 తల్లిపాలు అంశం తల్లిపాలకు మద్దతు నిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతికి ప్రాధాన్యత ఇవ్వటం బిడ్డ పుట్టిన వెంటనే అరగంటలోపు బిడ్డకు ముర్రిపాలు పట్టించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వడంద్వారా పిల్లల యొక్క మెదడు పెరుగుతుందన్నారు. తల్లిపాలు సులభంగా జీర్ణం అవుతాయనీ మరియు రోగనిరోధక శక్తి పెరుగుతుందనీ, తల్లి ఏ సమయంలోనైనా బిడ్డకు పాలు ఇవ్వవచ్చు అన్నారు. అలాగే తల్లిపాలు బిడ్డకు దేవుడు ఇచ్చిన వరం అని, తల్లి పాలు అమృతంతో సమానమని గ్రేడ్ వన్ సూపర్వైజర్ కే. ఉషారాణి గర్భవతులకు బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ వన్ సూపర్వైజర్ ఉషారాణి, తెలుగుదేశం పార్టీ వార్డ్ మెంబర్స్ బి. వీరయ్య, జె .గోపాలస్వామి ,అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ .కవిత ఆర్. తిరుపతమ్మ బీ. కమల ఏఎన్ఎమ్స్ ఆశాలు గర్భవతులు, బాలింతలు, లబ్దిదారులు, అత్తలు, తల్లులు,అంగన్వాడీ హెల్పర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చేనేతకు ఉచిత విద్యుత్ అమలు పై హర్షం



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఏపీ లో చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం నేటి నుండి ఉచిత విధ్యుత్ 200యూనిట్ల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీ ఎం చంద్రబాబు నాయుడు పెడన న కాంగ్రేస్ పార్టీ జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షులు ఆకురాతి జనార్ధన రావు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఈ పథకం అమలు చేయుటం చాలా సంతోషం. అలాగే చేనేత పై విధుస్తున్న జీ ఎస్ టీ పన్ను ను కూడా ఎత్తివేసి రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు పూర్వ వైభావం తేవాలని సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ మనవిచేస్తున్నాం అన్నారు.

## పట్టణంలో సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా ద్వితీయ మహాసభల



**జగ్గయ్యపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పట్టణంలో సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా ద్వితీయ మహాసభల సందర్భంగా ప్రధాన కూడలి వెంబడి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ దేశ చరిత్రలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వల్ల సామాన్యులకు ఒరిగింది లేదని,ప్రజల నడ్డి విరిచి అంబాని,అధానీలకు సంపదను దోచి పెడుతుందని, చిల్లర వర్తక వ్యాపారాలు,చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని, దీనితో వ్యాపారాలకు సామాన్యులు దూరం అవుతున్నారన్నారు. జియస్టి పేరుతో పన్నులను విధించి,బ్యాంకులో ఉన్న సంపదను అంబాని,అదాని కి దోచి పెడుతుందని ఆయన అన్నారు.రాష్ట్రంలో డబల్ ఇంజన్ కూటమి సర్కార్ కేంద్రం లో బిజెపికి అడుగులకు మడుగులు వత్తున్నారని, గత వైసిపి ప్రభుత్వం లో అదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రాగానే అదే బాటలో నడుస్తుందని ఆయన అన్నారు.వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదురుకొని ఎన్నో ప్రజా ఉద్యమాలలో ముందు పీఠాన నిలబడిందని, రాబోయే కాలంలో ఈ ఎర్రజెండా పార్టీ ని అధికారం వల్లే ప్రజాస్వామ్యం మనుగడ ఉంటుందన్నారు.ఈ సందర్భంగా సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట లో సహజ వనరులు సమృద్ధిగా ఉన్నాయని,ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక క్యారిడార్ ప్రభుత్వం ప్రకటించాలంటే కొంతమంది వ్యక్తులు మాత్రం అదానీ క్యారిడార్ గా ప్రకటిస్తే బాగుంటుందేమోనని ఆయన యద్దేవ చేసారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సానుభూతి పరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పాఠశాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన హై స్కూల్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో నడుస్తున్నదని నందిగామ డి వై ఇ ఓ సాంబశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక స్వామి పుల్లయ్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు అధ్యాపకురాలు నల్లూరి పద్మ స్వంత ఖర్చుతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డి వై ఇ ఓ చేతల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా దాత నల్లూరి పద్మను డి వై ఇ ఓ సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు ఘనంగా సన్మానించారు. తదుపరి డివైఇఓ ను పాఠశాల స్థలదాత స్వామి గోపాలరావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 7 అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాల నిర్వహించారు. వీరవల్లి మెయిన్ సెంటర్ మండల ప్రాథమిక పాఠశాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఝాన్సీరాణీ, ప్రధానోపాధ్యాయరాలు ఉషారాణీ , ఎఎన్ ఎం సునీత, 7 అంగన్వాడీ కేంద్రాల వర్కర్స్, ఆశా వర్కర్స్ పాల్గొని తల్లి పాలు విశిష్టత గురించి అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. ఆగష్టు 1 నుంచి 7వ తేది వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నారు. తల్లి పాలలో మహాశక్తి ఉందని పుట్టిన వెంటనే బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా రోగ నిరోధిక శక్తి పెరుగుతోందన్నారు. తల్లిమురిపాలు పుసుపుపచ్చని రంగులో ఉండి వ్యాధినిరోధక శక్తి ఉంటుందని తెలిపారు.

## శ్రీసిటీని సందర్శించిన 'అక్షరధాం' ఆధ్యాత్మిక గురువులు



**తిరుపతి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఢిల్లీలోని ప్రముఖ అక్షరధాం స్వామినారాయణ్ ఆలయానికి చెందిన ఆధ్యాత్మిక గురువులు అక్షర్ ప్రేమ్, వినమ్రవదన్ లు శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. వీరికి సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను వారికి వివరించారు. ప్రత్యేకించి శ్రీసిటీ పేరుకున్న ఆధ్యాత్మిక ప్రాధాన్యత గురించి హైలైట్ చేశారు.పర్యటనలో భాగంగా పారిశ్రామికవాడ పరిసరాలతో పాటు స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని, అక్కడ ఏర్పాటు చేసిన శ్రీసిటీ ఉద్యానవనాన్ని స్వామీజీలు సందర్శించారు. అక్కడనుంచి డైకిన్ ఏసీ పరిశ్రమకు వెళ్లి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు.పచ్చదనం, పర్యావరణం, ఆధ్యాత్మికకు పెద్దవేట వేస్తూ ముందుకు సాగుతున్న శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతిని ప్రశంసించిన స్వామీజీలు, శ్రీసిటీ ఎండీని అభినందిస్తూ ఆశీర్వచనాలు అందచేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా ప్రపంచ ఖ్యాతి కలిగిన అక్షరధాం ఆధ్యాత్మిక గురువులు శ్రీసిటీ సందర్శించడం తమకు దక్కిన అదృష్టం, గౌరవంగా భావిస్తున్నట్లు డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. వీరి పర్యటనతో ఈ ప్రాంతం మరింత ఆధ్యాత్మిక ప్రాధాన్యతను పొందుతుందన్నారు. దక్షణ భారతదేశంలో శ్రీసిటీ కేంద్రంగా స్వామినారాయణ్ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు.

## నూతనంగా మంజూరైన పెన్షన్లు అందజేసిన కూటమి నాయకులు





**కృత్తివెన్ను,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా... వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు అందించి నూతనంగా మంజూరైన పింఛనులను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి గ్రామంలో కూటమి నాయకులు అందించారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను నాలుగు వేలు చేసి కొత్త పింఛనులు కూడా మంజూరు చేయడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో పట్టపు నాగుల మీరా పట్టపు రాధాకృష్ణ కూనసాని చిన్నా,పట్టపు రాంబాబ జొన్నాల.వెంకటేశ్వర రావు,పట్టపు.సరస్వతి రావు,బి నాగ బాబు యర్రంశెట్టి.శ్రీను,కరెంట్.బాబు. సెక్రటరీ మహేశ్వర రావు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వా వసు నామ సంవత్సర శ్రావణ శనివారం యాగం ప్రారంభం



**విస్సన్నపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ద్వారకా నగర్ లో శ్రీశ్రీశ్రీ గణపతి కుమారస్వామి నాగేంద్ర స్వామి అంకమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టకు మూడు రోజుల దీక్షకు శనివారం ఉదయం వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తం 9 గంటల 45 నిమిషాలకు యాగం ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. యాగశాల ప్రదక్షణ, భూత బలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, రిత్విక్ వం-ణలు, దీక్షాధరణ అఖండ దీపారాధన అస్త్ర రాజార్చన ప్రధాన కలశారాధన మత్యం గ్రహణం అంకురారోహణం అగ్ని ప్రతిష్టాపనము ఆవరణ మూర్తి మూల మంత్ర హెూమములు ధ్వజారోహణం నీరాజనా మంత్ర పుష్పం తీర్థ ప్రసాదం పంపిణీ తదితర కార్యక్రమాలు జరగనున్నట్లు తెలియజేశారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**అమలాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అనారోగ్యాల బారిన పడిన రోగులకు, దైవంగా భావించే పవిత్రమైన వైద్య వృత్తి ద్వారా పురజనులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ చికిత్సలను అందించడంలో కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వైద్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ నందు అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రా న్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న.ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అయిన వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్మికులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నది ఆరా తీసి హెల్త్ రికార్డులను పరిశీలించి వైద్య సేవలు అందిస్తున్న సరళిని గుర్తించారు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించే ముఖ్యమైన విభాగం అర్బన్ ప్రైమరీ హెల్త్ కేంద్రం ద్వారా, నాణ్యమైన ఆరోగ్య సేవ లను అందిం చేందుకు చర్యలు తీసు కోవాలని జ్వరాలు, జలుబు సీజనల్ వ్యాధులు సాధార ణ వ్యాధు లకు మెరుగైన చికిత్సలు అందించాలని ఆదేశించారు . చిన్నారులకు ఇమ్యునైజేషన్ కార్యక్ర మాలు గర్భిణీలకు ప్రసూతి వైద్య సేవలు నిర్దిష్ట కాలవ్యవ ధులలో నిర్వ హిస్తూ ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచాలన్నారు.